మన నవతెలంగాణ
బోథ్
నియోజకవర్గం ప్రత్యేక సంచిక
ఆదిలాబాద్ | 8 పేజీలు | శుక్రవారం 04 ఆగస్టు 2023

గిరిజనులదే ఆధిపత్యం..!

- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ వరకు సాగిన ప్రస్థానం
- ఐదుసార్లు హస్తం.. నాలుగు సార్లు టీడీపీ హవా
- తొలినాళ్లలో ప్రభావం చూపించిన కమ్యూనిస్టులు
- బోథ్ నియోజకవర్గంలో ఆసక్తికర అంశాలు

వివరాలు 4లో...



అభివృద్ధి పథంలో బోథ్ నియోజకవర్గం

- సంక్షేమ పథకాల అమలులో ముందంజ
- దళితబస్తీలో రాష్ట్రంలో మొదటి స్థానం
- ప్రతి గిరిజన గ్రామానికి బీటీ రోడ్డు
- తాజాగా సొనాల మండలం ఏర్పాటు
- జనరల్ డిగ్రీ కళాశాల మంజూరు



నవతెలంగాణ-ఇచ్చోడ

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సారథ్యంలో బోథ్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలిచింది. ఉపాధ్యాయ వృత్తికి రాజీనామ చేసి ప్రజా సేవకు అంకితమైన ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గిరిజన ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తున్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు. దళితుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబస్తీ పథకం అమలులో రాష్ట్రంలోనే నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచింది. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. రహదారులు, విద్యా, వైద్యం రంగాల్లో ఈ పదేండ్లలో పాలనలో నియోజకవర్గంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.



ముఖ్రా(కె) గ్రామం రోడ్డు

పల్లెపల్లెకు బీటీ రోడ్లు

బోథ్ నియోజకవర్గంలో ప్రతి పల్లెకు బీటీ రోడ్లు మంజురయ్యాయి. బోథ్ నుంచి అడెల్లి వరకు బీటీ రోడ్డుకు రూ.6.52 కోట్ల నిధులు మంజురు చేశారు. జీఓ 170లో భాగంగా రూ.42.29 కోట్లతో గిరిజన గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేశారు. రూ.6.40కోట్లతో గుడిహత్నూర్ మండలం కొల్హారి, మోరండి బ్రిడ్జిల నిర్మాణం చేపట్టారు. రూ.18 కోట్లతో జందాపూర్ నుంచి కరంజి వరకు, రూ.53.68 కోట్లతో 26 పీఆర్ బీటీ రోడ్ల విస్తరణ చేపట్టారు. రూ.20 కోట్లతో జందాపూర్ నుంచి ఈదుల్ల సావర్గావ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రూ.7.95 కోట్లతో కుంటాల వాటర్ ఫాల్ రోడ్, బోథ్ నిగిని, ఇచ్చోడ, సిరిచెల్మ రోడ్లు, ఆర్అండ్బీ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించారు. ఇచ్చోడ మండల కేంద్రం నుంచి ముఖ్రా గ్రామం వరకు బీటీ రోడ్డుకు రూ.19.17కోట్లు కేటాయించారు. వడూర్, తాంసి - కప్పర్ల రోడ్ల అభివృద్ధికి రూ.19కోట్లు కేటాయించారు. ఇలా ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు మంజూరు చేశారు. అంతే కాకుండా గ్రామాల్లో రూ.29కోట్లతో అంతర్గత రోడ్లు నిర్మించారు.



నియోజకవర్గంలో పల్లె దవఖానా

పర్యాటక స్థలాల అభివృద్ధి

బోథ్ నియోజకవర్గంలోని పర్యాటక స్థలాలను అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సీడీపీ నిధులు 18కోట్లతో 952 పనులు చేపట్టారు. కుంటాల జలపాతం వద్ద పర్యాటకుల సౌకర్యార్థం రూ.3.81కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద రూ.9కోట్లతో అర్బన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. పరిపాలన సౌలభ్యం కోసం నియోజవర్గంలో 114 గ్రామ పంచాయతీలు ఉండగా 115 తండాలు, గూడాలను అదనంగా గ్రామ పంచయతీలుగా ఏర్పాటు చేయడంతో మొత్త 229 జీపీలుగా ఏర్పడ్డాయి. (టిడబ్ల్యు) జీవో 32లో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20లక్షల చొప్పున 50 గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేశారు. ఇటీవల సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సొనాలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కుంటాల జలపాతం

ప్రాజెక్టుల నిర్మాణం

పిప్పల్కోటి వద్ద రూ.368కోట్లతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం జరుగుతోంది. కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.794.33 కోట్లు కేటాయించారు. రూ.69 కోట్లతో 25 చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపడుతున్నారు. 19నూతన చెరువుల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు.

విద్యా, వైద్య రంగాల అభివృద్ధి

నియోజకవర్గంలో విద్యా, వైద్య రంగాల్లో అభివృద్ధి కనిపిస్తోంది. ఇటీవల ఇచ్చోడ కేంద్రంగా జనరల్ డిగ్రీ కళాశాల మంజూరు కావడంతో ఉన్నత విద్యకు అవకాశాలు మెరుగయ్యాయి. ఇదే కాకుండా సోషల్ వెల్ఫేర్-1, బీసీ వెల్ఫేర్-2, మైనార్టీ వెల్ఫేర్-1, ట్రైబల్ వెల్ఫేర్-1 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసుకొని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని చేపట్టి నియోజకవర్గ పరిధిలో 100 పాఠశాలలను ఎంపిక చేసుకొని రూ.18.70కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. వీటితో పాటు కేజీబీవీ భవనాలు, ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ, బీసీ, పీజీ హాస్టళ్లు ఏర్పాటయ్యాయి.

నియోజకవర్గంలో 37 పల్లె దవాఖానాలు

నియోజకవర్గంలో నూతనంగా 37 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశారు. తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణానికి రూ.1.52కోట్లు కేటాయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మతులకు తాంసి ఆరోగ్య కేంద్రానికి రూ.1.94 కోట్లు కేటాయించగా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమత్తులకు సైతం నిధులు కేటాయించారు. 1244 కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేయగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. నియోజకవర్గంలో 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్కానింగ్ యంత్రాలు, కంటి వెలుగు పథకం ద్వారా నియోజకవర్గంలో 16టీంలతో 1,04,162 మందికి స్కానింగ్ చేసి అవసరమైన వారికి కళ్ల జోళు అందజేశారు.

రైతు సంక్షేమానికి

రైతుబంధు పథకం ద్వారా ఇప్పటి వరకు 77477 మంది లబ్ధిదారులకు రూ.1172.60 కోట్లు విడుదల చేశారు. రూ.13.50కోట్లతో 5మండలాల్లో గోదాముల నిర్మాణం చేపట్టారు. మృతి చెందిన రైతు కుటుంబానికి అండగా రైతు బీమా పథకం ద్వారా ఇప్పటి వరకు 1664 మంది రైతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.83.20 కోట్ల నిధులు మంజూరయ్యాయి.



బోథ్ ఎక్స్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న అర్బన్ పార్కు

ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు

- రానున్న ఎన్నికలకు సమాయత్తమవుతున్నాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ఆదిలాబాద్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర సీపీఐకి ఉంది. జిల్లా వాసులు సుదీర్ఘకాలంగా ఎదురుచూసిన పోడు భూముల సమస్యలపై అనేక ఏండ్లు ఉద్యమించాం. రథయాత్ర, ఐటీడీఏ ముట్టడి వంటి కార్యక్రమాలు నిర్వహించాం. మా పోరాటంలో భాగంగానే ప్రభుత్వం స్పందించి హక్కుపత్రాలు పంపిణీ చేసింది. వీటితో పాటు పేదలకు ఇండ్ల స్థలాలు,ఇండ్లు మంజూరుచేయాలని వంద రోజుల పాటు నిరహార దీక్షలు చేపట్టాం. వీటితో పాటు అధిక ధరలు, విద్యుత్ ఛార్జీల పెంపు తదితర వాటిపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేపట్టాం. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై స్పందించాం. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కూడా పోరాటం చేపట్టాం. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టడమే మా ధ్యేయం. పార్టీ చేపట్టిన కార్యక్రమాల పట్ల ప్రజల్లో చాలా వరకు సానుకూలత ఉంది. గతంలో ఆదిలాబాద్ నియోజకవర్గంలో 1952 నుంచి 1972 వరకు పార్టీ నాయకులు ఎమ్మెల్యేలుగా పనిచేశారు. నాలుగు సార్లు మున్సిపల్ ఛైర్మెన్‌గా పనిచేసిన చరిత్ర ఉంది. జిల్లాలో అనేక మంది స్థానిక ప్రజాప్రతినిధులు ఉండేవారు. రానున్న ఎన్నికల్లోనూ పార్టీ కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.

మత సామరస్యానికి ప్రతీక..సిరిచల్మ

నవతెలంగాణ-ఇచ్చోడ



సిరిచల్మ శివాలయం

ప్రాచీనమైన శివాలయం మత సామరస్యాలకు వేదికగా నిలుస్తోంది. మండలంలోని సిరిచల్మ గ్రామంలోని శివాలయం క్రీ.పు 600 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణ దేవరాయుల కాలంలో నిర్మించబడింది. 15 సంత్సరాల క్రితం పురావస్తు శాఖ దీనిని నిర్ధారించింది. శివాలయాన్ని మల్లిఖార్జున స్వామి ఆలయమని కూడా అంటారు. దేవాలయ ప్రాంగణంలో అన్ని మతాలకు చెందిన మత వ్యవస్థాపకుల విగ్రహాలు ఉన్నాయి. శివలింగంతో పాటు వెంకటేశ్వర గోపురం, కార్తీకేయుడు, గౌతమబుద్ధుడు, వర్ధమాన మహావీరుడు, ఆంజనేయుని విగ్రహాలతో పాటు నవగ్రహాలు, ఏడు గోపురాలు ఉన్నాయి. ముఖ్యంగా శైవమతం, బౌద్ధమతం, విష్ణుమతం, జైనమతాలకు నిలయం ఈ దేవాలయం. అన్ని మతాలకు సమ ప్రాధాన్యత ఇచ్చిన రాజులలో శ్రీకృష్ణదేవరాయులు ఒకరు. ఇచ్చోడ మండల కేంద్రానికి 15 కి.మీ దూరంలో ఉన్న ఈ శివాలయంలో ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులతో ఆలయం కిటకిటలాడిపోతుంది. మండలంలోని చుట్టు పక్కల గ్రామల నుండే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుండి కూడా భక్తులు తరలి వస్తారు. ఉత్సవాల సందర్భంగా 21 అడుగుల పొడువు, 11 అడుగుల వెడెల్పు గల గుండంలో హెూమం నిర్వహిస్తారు. తిరుమని, సీసం కట్టెలు వేసిన అగ్ని గుండంలోంచి నడుచుకుంటూ పూజారి పల్లకిని తీసుకెళ్ళడం ఇక్కడి ప్రత్యేకత. రథంతో భక్తులు ఊరేగింపు నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులతో ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్న ఇంత వరకు దేవాదాయ శాఖ గుర్తింపు లేదు. ప్రభుత్వ పరంగా ఎటువంటి సౌకర్యాలు కల్పించబడడం లేదు. భక్తులకు స్నానపు గదులు, మూత్ర శాలలు, వంట శాలలు లేక ఇబ్బందులు పడుతుంటారు. ముఖ్యంగా ఆలయం పురాతమైనందున శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిని దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకొని ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పరిష్కారానికి నోచుకోని సమస్యలు

• కొత్త మండలాల్లో సొంత భవనాలు కరువు • ఎన్నికల హామీలు నెరవేరని వైనం


శిథిలావస్థకు చేరిన బోథ్ తహసీల్దార్ కార్యాలయం

నవతెలంగాణ-సిరికొండ

స్వరాష్ట్ర పాలనలో బోథ్ నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆశించిన ప్రజలకు ఇంకా కొన్ని సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అధికారులు, పాలకులు మారినా సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అన్ని రకాల వనరులు ఉన్న బోథ్ నియోజకవర్గం మాత్రం అభివృద్ధిలో వెనుకబడిందని పలువురు ఆరోపిస్తున్నారు. బోథ్ మండల కేంద్రానికి మంజూరైన డిగ్రీ కళాశాల నేటికీ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే కొనసాగుతోంది. దీంతో విద్యార్థులు నష్టపోతున్నారు. కళాశాల భవనానికి స్థలం లేదని, భవనాల కొరతతో ఆదిలాబాద్‌లో కొనసాగిస్తున్నారు. నియోజకవర్గంలో ఉండాల్సిన డిగ్రీ కళాశాల వేరే చోట కొనసాగించడం పట్ల పాలకుల నిర్లక్ష్యం స్పష్టమవుతోంది. నియోజకవర్గానికి జిల్లా కేంద్రం దూరభారం ఎక్కువ కావడంతో పేద విద్యార్థులు చదువును మధ్యలోనే మానేస్తున్నారు.

శిథిలావస్థలో ప్రభుత్వ కార్యాలయాలు

నిజాం కాలంలో తాలూకా కేంద్రంగా ఉన్న బోథ్‌లో దశాబ్దికాలం నాటి తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో పరిపాలన సాగుతోంది. తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త మండలాల్లో పరిపాలన సాగించేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఇంబ్బందులు ఎదురవుతున్నాయి. బోథ్ నియోజకవర్గంలో రెండు కొత్త మండలలాను భీంపూర్, సిరికొండను ఏర్పాటు చేశారు. నూతన మండలాలను ఏర్పాటు చేసి 8సంవత్సరాలు కావస్తున్నా కార్యాలయాలు సొంత భవనాలకు మాత్రం నోచుకోవడం లేదు. సిరికొండలో తహసీల్దార్ కార్యాలయాన్ని పశువుల దవాఖానాలో, పోలీస్‌స్టేషన్‌ను ఆరోగ్య ఉప కేంద్రంలో కొనసాగిస్తున్నారు. దీంతో వైద్య సిబ్బంది రోగులకు, గర్భిణులకు, చిన్న పిల్లలకు టీకాలను వేసేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయనికి తీసుకొస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయం మొన్నటి వరకు అద్దె భవనంలో కొనసాగగా, ఇంటి యజమానికి ప్రభుత్వం అద్దె చెల్లించక ఖాళీ చేశారు. ఇప్పుడు విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం కొనసాగుతోంది. ఐకేపీ కార్యాలయం అద్దె భవనంలో నడుస్తోంది. అలాగే భీంపూర్ నూతన మండలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఐకేపీ, అగ్రికల్చర్ కార్యాలయాలు గ్రామ అభివృద్ధి కమిటీ భవనాల్లో, పోలీస్‌స్టేషన్ పురాతన ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతోంది. ఇంకా కొన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి స్థాయిలో లేవనే ఆరోపణలు ఉన్నాయి.

బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలి

నిజాం కాలంలో నియోజకవర్గంగా ఏర్పడిన బోథ్ నియోజకవర్గం కేంద్రం రోజురోజుకూ అస్తిత్వాన్ని కోల్పోతోందని, ఏ పని ఉన్న జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. నాడు తాలూకా కేంద్రాలుగా ఉన్న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాలుగా మారగా, ఉట్నూర్ డివిజన్ కేంద్రంగా ఏర్పడింది. కాని బోథ్‌ను మాత్రం అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన బాట పట్టారు. బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని స్థానికులు దీక్షలు, ర్యాలీలు, ధర్నాలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు. బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

పూర్తికాని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

నియోజకవర్గంలో ఎక్కువ శాతం నిరుపేద కుటుంబాలే ఉన్నాయి. ఎన్నికల సమయంలో ప్రతి గ్రామంలో నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. తాంసి మండలంలోని అర్లి గ్రామంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ దత్తత తీసుకొని దాదాపుగా 100 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి మూడు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు ఇండ్లు నిర్మాణాలు పూర్తి కాలేదు. అలాగే సిరికొండ మండలంలో 26 మంజూరు కాగా 16 ఇండ్లు పూర్తై 10 పెండింగ్‌లో ఉన్నాయి. ఉన్న గుడిసెలను తీసేసి కిరాయి ఇండ్లలో ఉంటున్నారు. కొందరు స్లాబ్ వేయకుండానే, ఇళ్లపై రేకులను వేసుకొని, కిరాయిలను కట్టలేక నివాసం ఉంటున్నారు. కొన్ని మండలాల్లో అసలు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మాణమే చేపట్టలేని పరిస్థితి ఉంది. గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి సొంత స్థలంలోనే ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షల వరకు ఆర్థికసాయం చేస్తామని ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. గృహలక్ష్మి పథకమైనా సరిగా అమలు చేసి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని పేదలు ఆశగా ఎదురుచూస్తున్నారు.




సిరికొండ ఆరోగ్య ఉప కేంద్రంలో కొనసాగుతున్న పోలీస్‌స్టేషన్


పశు వైద్య శాలలో సిరికొండ తహసీల్దార్ కార్యాలయం

బీఆర్ఎస్‌దే మళ్లీ అధికారం

• పార్టీకి జిల్లాలో బలమైన కేడర్ ఉంది

• బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) మళ్లీ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న స్పష్టం చేశారు. జిల్లాలో పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నాం బలం ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ చేరుతున్నాయి. గ్రామంలో 300 కుటుంబాలు ఉంటే అందులో 200కుటుంబాలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, సీఎం సహాయ నిధి ద్వారా అనేక మందికి ప్రయోజనం చేకూరింది. ఆపద సమయంలో పార్టీ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నాం. అవుట్‌సోర్సింగ్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నాం. దీంతో ప్రతి బూత్‌లో 50శాతం ఓట్లు బీఆర్ఎస్ వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. పార్టీ నిర్మాణం చాలా బలంగా ఉంది. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో అనేక సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రతి గ్రామంలో 15మందితో కూడిన శాఖ ఉంది. ఇది కాకుండా పార్టీకి అనుబంధంగా వివిధ సంఘాలున్నాయి. పట్టణంలోని ప్రతి వార్డులో సుమారు వందమంది కార్యకర్తలు నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు మాకు ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మరోసారి జిల్లాలో అన్ని స్థానాలు కైవసం చేసుకుంటాం. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజా పోరాటాలే మా బలం

• రాబోయే ఎన్నికల్లో కీలకపాత్ర పోషిస్తాం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



జిల్లాలో నిర్వహించిన ప్రజా పోరాటాలే సీపీఐ(ఎం)ను ప్రజల్లో నిలబెట్టాయి. కొన్నేండ్లుగా పార్టీ అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించింది. వాటి పరిష్కారం కోసం కృషిచేసి అసలైన ప్రతిపక్ష పాత్రను పోషించాము. జిల్లా కేంద్రం సమీపంలోని సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ కోసం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలను ఏకతాటిపై తీసుకొచ్చి ఆరు నెలల పాటు అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించాం. ఈ పోరాటం ప్రజల్లో పార్టీ ప్రతిష్టను మరింత పెంచింది. కరోనాకాలంలో పేదలకు అండగా నిలబడ్డాం. ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించాం. గిరిజనులకు పోడు హక్కులు రావడంలో పార్టీ కృషి చాలా ఉంది. ఆదివాసులు ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, ఇతర మౌళిక వసతులు కల్పించాలని పోరాడాము. అన్ని రంగాల్లోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చేసిన పోరాటాలు, సమ్మెలు సాధించిన విజయాలు అనేకమున్నాయి. మహిళలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టాం. కొత్తగా అనేక గ్రామాల్లో పార్టీ విస్తరించింది. ఈ మధ్య కాలంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు పొలిట్‌బ్యూరో సభ్యుడు బీ.వీ.రాఘవులు జిల్లాలో నిర్వహించిన బహిరంగల్లో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు.

టమాట సాగులో..సం 'తోషం'

నవతెలంగాణ-ఇచ్చోడ



ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామం టమాట పంటకు నాంది పలికింది. టమాట సాగు గురించి ఎవరిని అడిగిన నిస్సంకోచంగా తోషం పేరే చెబుతారు. తోషం గ్రామ పరిధిలోని టాకిగూడ గ్రామ ప్రజలు తమ అవసరం కోసం కొద్దిగా టమాట పంటను పండించేవారు. వారే ఇప్పుడు ఈ టమాట పంటను ఎక్కువ విస్తీర్ణంలో పండిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. దీనిని చూసి చుట్టు పక్కల గ్రామాల సన్న చిన్న కారు రైతుల దగ్గర నుండి మొదలుకొని అందరూ టమాట సాగు చేయడం మొదలు పెట్టారు. అభిరుచి గల వ్యాపారులు కొందరు ఈ ప్రాంతంలోని భూమిని కౌలుకు తీసుకొని మరీ టమాట పండించడంతో తోషం పేరు సుదూర ప్రాంతాలకు కూడా పాకింది. గుడిహత్నూర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు మొదట్లో కంచ్, పూస అల్లి, పూస రూబి అనే టమాట రకాలను పండించేవారు. ఈ రకం టమాట చిన్నదిగా ఉండి దిగుబడి అంతంత మాత్రంగా ఉండడంతో కొత్త రకాలైన చక్రి, సేప్ టమాట (హైబ్రీడ్) విత్తనాలు వేసి టమాట పంటను రైతులు ఆసక్తిగా సాగు చేస్తున్నారు. తోషం టమాటను ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకే కాకుండా మహారాష్ట్రలోని నాగ్పూర్, చంద్రపూర్, కర్ణాటక, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతవుతుంటాయి. ఇక్కడి నుండి వ్యాపారులు టమాటను రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి సుదూర ప్రాంతాలకు తీసుకెళ్ళడంతో గుడిహత్నూర్ టమాట కేంద్రంగా ఏర్పడింది. టమాట పంటతో పాటు రైతులు మిర్చి, కాకర, వంకాయ, పువ్వు గోబి, ఆకు గోబి, పాలకూర, మెంతికూర తదితర కూరగాయలను పండిస్తారు.



దళారుల వలలో రైతులు

గుడిహత్నూర్ మండలంలో ఎంత పెద్ద మొత్తంలో టమాట పండిస్తారో అంత ఘోరంగా దళారుల చేతిలో రైతులు మోసపోతుంటారు. మండలంలో దాదాపుగా అమాయక గిరిజన రైతులే టమాట పంటను సాగుచేస్తారు. వీరి వద్ద నుండి సీజన్లో మధ్య దళారులు రోజూ సుమారు 10 లారీల టమాట కొనుగోలు చేసి ఎగుమతి చేస్తుంటారు. ఎంత తక్కువ రేటుతో కొనుగోలు చేయాలో నిర్ణయించుకొని మధ్య దళారులు వ్యాపార వ్యవహారం కొనసాగిస్తారు. ఇదేమీ తెలియని రైతులు మార్కెట్ ధరలు తెలుసుకోకుండానే విక్రయిస్తారు. ఇలా మధ్య దళారులు పెద్ద మొత్తంలో లాభాలు గడిస్తుంటే రైతులు మాత్రం మోసానికి గురవుతూనే ఉన్నారు.

మెనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నాం

• ఈ సారి జిల్లాలో పార్టీ విజయం సాధిస్తుంది


• కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మెనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ, రూ.15వేల చొప్పున రైతుబంధు, రూ.500లకే గ్యాస్ సరఫరా, రూ.4వేల పింఛన్, గృహ నిర్మాణానికి రూ.5లక్షలు తదితర వాటిని వర్తింపజేస్తామని ప్రతి ఇంటికి వెళ్లి చెబుతున్నాం. మా పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్‌రూంలు ఇవ్వకపోవడం.. రుణమాఫీ చేయకపోవడం, వివిధ రకాల సబ్సిడీలు ఎత్తివేయడం వంటి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం. ఇటీవల జిల్లా కేంద్రానికి వచ్చిన రేవంత్‌రెడ్డి సుమారు 30వేల మందితో పాదయాత్ర చేపట్టారు. ఈ యాత్ర విజయవంతం కావడంతో అనేక మంది కాంగ్రెస్‌లో చేరాలని భావిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు చాలా యాక్టివ్‌గా ఉన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో రెండు సీట్లే కాకుండా..ఉమ్మడి జిల్లాలో పది సీట్లు తామే గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

గిరిజనులదే ఆధిపత్యం..!



ఆదిలాబాద్ జిల్లాలో రెండు శాసనసభ నియోజకవర్గాలు ఉండగా ఇందులో బోథ్ నియోజకవర్గం ఒకటి. 1962 నుంచి ఇక్కడ శాసనసభ స్థానానికి ఎన్నికలు జరిగినా 1967లో గిరిజనులకు రిజర్వ్ చేయబడింది. అప్పటి నుంచి గిరిజన ఎమ్మెల్యేలే ఇక్కడి నుంచి ఎన్నికవుతూ వస్తున్నారు. నియోజకవర్గం ఆవిర్భావం నుంచి ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఏండ్లుగా గెలుపొందుతూ వచ్చింది. టీడీపీ ఆవిర్భావంతో కాంగ్రెస్ పట్టు కోల్పోయింది. సుమారు 20ఏండ్ల పాటు ప్రతిపక్ష పాత్రకే పరిమితమైంది. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ ముఖ్య పాత్ర పోషించగా, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం నియోజకవర్గంలో గులాబీ పార్టీ ఆధిపత్యం కనబరుస్తూ వస్తోంది. ప్రస్తుతం తొమ్మిది మండలాలు కలిగిన ఈ నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నియోజకవర్గ ఆవిర్భావంలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ప్రముఖంగా ఉండేది. ఇక్కడ సీపీఐ మూడు సార్లు ప్రత్యర్థిగా రంగంలోకి దిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతిలో ఓటమి పొందినా గణనీయమైన ఓట్లు సాధించడం విశేషం.

నవతెలంగాణ- బోథ్

ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో తొమ్మిది మండలాలు బోథ్, ఇచ్చోడ, బజార్‌హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, సిరికొండ, భీంపూర్, తాంసి, తలమడుగు మండలాలు ఉన్నాయి. ఒకప్పుడు తాంసి, తలమడుగు మండలాలు ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఉండగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ రెండు మండలాలు బోథ్‌లో కలిశాయి. ఈ మండలాల పరిధిలో తొలి నుంచి గిరిజనుల జనాభా అధికంగా ఉండటంతో 1967లో ఈ నియోజకవర్గం ఎస్టీకి రిజర్వ్ చేయబడింది. అప్పటి నుంచి గిరిజనులే ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతున్నారు. రిజర్వ్ చేయడానికి ముందు తొలిసారి 1962లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి సి.మాధవరెడ్డి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి అప్పటి సీపీఐ అభ్యర్థి ఆర్.రెడ్డిపై గెలుపొందారు. అనంతరం 1967లో రిజర్వ్ చేయబడినప్పటి నుంచి గిరిజనులే ప్రజాప్రతినిధులుగా రాణిస్తున్నారు.

తొలుత కాంగ్రెస్..అనంతరం టీడీపీ..తాజాగా టీఆర్ఎస్

బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనేక ఏండ్లు తన ఆధిపత్యాన్ని చాటింది. 1962లో మాధవరెడ్డి గెలుపొందగా.. 1967లో ఎస్.ఏ.దేవ్‌షా, 1972లో మరోసారి ఏస్.ఏ దేవ్‌షా కాంగ్రెస్ నుంచి గెలుపొందగా.. ఈ మూడుసార్లు కూడా సమీప ప్రత్యర్థి సీపీఐ అభ్యర్థి కావడం గమనార్హం. సీపీఐ నుంచి ఆర్.రెడ్డి, డి.ఆశారావు, ఏ.ఆర్.రావు ఎన్నికల బరిలో దిగి ఓటమి చెందారు. ఓటమి చవిచూసినప్పటికీ ఈ నియోజకవర్గంలో తొలినాళ్లలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. అనంతరం 1978లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అమర్‌సింగ్ తిలావత్ సమీప ప్రత్యర్థి జనతా పార్టీ అభ్యర్థి గణేష్‌జాదవ్‌పై గెలుపొందారు. 1983లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎం.కాశీరాం సీపీఐ అభ్యర్థి వి.జి.రెడ్డిపై గెలుపొందారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ఈ నియోజకవర్గంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. 1985 నుంచి 1999 వరకు వరుసగా నాలుగు సార్లు టీడీపీ ఈ నియోజకవర్గంలో సత్తాచాటింది. 1985, 1989లో టీడీపీ నుంచి బరిలో దిగిన గోడం రామారావు ఎమ్మెల్యేగా గెలుపొంది దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు హయాంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా సేవలందించారు. అనంతరం ఆయన కుమారుడు గోడం నగేష్ 1994,1999లో జరిగిన వరుసగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో గెలిచి చంద్రబాబు హయాంలో మంత్రిగా పనిచేశారు. అనంతరం 2004 నుంచి తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) హవా ప్రారంభమైంది. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి సోయం బాపురావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ 2009లో మళ్లీ టీడీపీ నుంచి మరోసారి గోడం నగేష్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడంతో అప్పటి నుంచి టీఆర్ఎస్ నుంచి రాథోడ్ బాపురావు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014,2018 ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

నియోజకవర్గంలో ఇప్పటి వరకు గెలిచిన అభ్యర్థులు, ప్రత్యర్థుల వివరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	సమీప ప్రత్యర్థి
1962	సి.మాధవరెడ్డి(కాంగ్రెస్)	ఆర్.రెడ్డి(సీపీఐ)
1967	ఎస్.ఏ.దేవ్‌షా (కాంగ్రెస్)	డా.ఆశారావు(సీపీఐ)
1972	ఎస్.ఏ.దేవ్‌షా (కాంగ్రెస్)	ఏ.ఆర్.రావు(సీపీఐ)
1978	అమర్‌సింగ్ తిలావత్(కాంగ్రెస్)	గణేష్‌జాదవ్(జనతా)
1983	ఎం.కాశీరాం (కాంగ్రెస్)	వీ.జీ.రెడ్డి(సీపీఐ)
1985	గోడం రామారావు(టీడీపీ)	సిడాం భీంరావు(కాంగ్రెస్)
1989	గోడం రామారావు(టీడీపీ)	అమర్‌సింగ్ తిలావత్(కాంగ్రెస్)
1994	గోడం నగేష్(టీడీపీ)	కె.చౌహాన్(కాంగ్రెస్)
1999	గోడం నగేష్ (టీడీపీ)	కొడప కోసురావు(కాంగ్రెస్)
2004	సోయం బాపురావు(టీఆర్ఎస్)	గోడం నగేష్ (టీడీపీ)
2009	గోడం నగేష్ (టీడీపీ)	అనిల్‌జాదవ్ (కాంగ్రెస్)
2014	రాథోడ్ బాపురావు (టీఆర్ఎస్)	అనిల్‌జాదవ్ (కాంగ్రెస్)
2018	రాథోడ్ బాపురావు (టీఆర్ఎస్)	సోయం బాపురావు(కాంగ్రెస్)

పదేండ్ల పాలనలో బోథ్‌కు తీరని నష్టం

- ఏఐసీసీ సభ్యులు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నరేష్ జాదవ్

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

నీళ్లు, నిధులు, నియామకాలు అని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేండ్లు కావస్తున్నా బోథ్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఏఐసీసీ సభ్యులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నరేష్ జాదవ్ అన్నారు. 'మన నియోజకవర్గం' ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. లక్షల ఎకరాలకు నీరందిస్తామన్న పాలకులు కుప్టి ప్రాజెక్ట్ నిర్మాణం కలగానే మిగిలిందని విమర్శించారు. కుప్టి ప్రాజెక్ట్ నిర్మిస్తే 6.5టీఎంసీల నీటిని నిల్వ చేయొచ్చని, 35వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అన్నారు. దీని ద్వారా సాగు, తాగునీరు అందించి ఆయకట్టును పెంచి రైతుల అభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు. కుప్టి నుంచి వర్షాకాలంలో 29 టీఎంసీల నీరు వృథాగా పోతోందన్నారు. ప్రాజెక్ట్ నిర్మిస్తే 6.5 టీఎంసీల నీటిని నిల్వ చేసి, 150 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని జేఈఎన్ఐసీఓ హైదరాబాద్ సంస్థ నివేదిక ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం దీన్ని నిర్లక్ష్యం చేసి, ఉపాధి అవకాశాలు లేకుండా చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్య అన్న ప్రభుత్వం బోథ్ నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కాలేజ్‌లు ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక పిల్లల సంఖ్య పడిపోతోందన్నారు. నియోజకవర్గంలో రోడ్ల కనెక్టివిటి లేదన్నారు. పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అభివృద్ధి చేయలేదని తెలిపారు. దీంతో అత్యవసరం వస్తే కనీస సౌకర్యాలు లేక రోగులను నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్‌కు తరలించే క్రమంలో మృతి చెందుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్‌లు, రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,



డ్వాక్రా మహిళలకు పావల వడ్డీ రుణాలు అనడమే తప్ప వడ్డీ డబ్బులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రాఖ్యాతిగాంచిన కుంటాల, పొచ్చెర, గాయత్రి, కనకదుర్గ జలపాతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాంగ్రెస్ ప్రభుత్వం 2011లో కుప్టి ప్రాజెక్ట్ మంజూరు చేసింది. తాను కుప్టి ప్రాజెక్టు గురించి సీఎం దృష్టికి తీసుకెవెళ్లానని, దానిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, భరోసా కల్పించానని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ రైతులకు రూ.2 లక్షలు ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. ఎకరానికి రూ.15వేల రైతుబంధు, పోడు భూములకు పట్టాలు, ఆడ బిడ్డలకు రూ.500కే గ్యాస్ సిలెండర్, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కలిపి రూ.8వేల పెన్షన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. భూమి లేని కూలీలకు ప్రతి ఏడాదికి రూ.12వేల ఆర్థిక సాయం, అమరుల తల్లిదండ్రులకు రూ.25 వేల పింఛన్ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌తో పాటు యూత్ డిక్లరేషన్‌ను ప్రవేశపెట్టింది. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదే నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగ నియమాకాలు చేపడతామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి అందిస్తామని పేర్కొన్నారు.

బోథ్ డిక్లరేషన్

కుప్టి ప్రాజెక్ట్ 6.5టీఎంసీతో 35వేల ఎకరాలకు సాగు నీరు అందేవిధంగా నిర్మిస్తామని అన్నారు. నవోదయ పాఠశాల ఏర్పాటు చేయడంతో పాటు డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఆదివాసీ తొలి ఐఏఎస్ మడావి తుకారాం



బోథ్ : అసలే పేదరికం.. ఆపై ఆదివాసీ బిడ్డా.. గ్రామాల్లో సౌకర్యాలు లేవని నిరుత్సాహ పడలేదు.. పేదరికం వెంటాడుతున్నా ఆవేదన చెందలేదు..అందుబాటులో ఉన్న అరకొర సదుపాయాలనే తన లక్ష్యానికి మెట్లుగా మార్చుకున్నాడు..ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి బాటలు వేశాడు. ఆదిలాబాద్ జిల్లా చరిత్రలోనే ఆదివాసీల్లో తొలి ఐఏఎస్ అధికారిగా పేరుగాంచాడు. ఉట్నూర్ మండలంలోని లక్షెట్టిపేట గ్రామానికి చెందిన మడావి తుకారాం. మండలంలోని లక్షెట్టిపేట గ్రామానికి చెందిన మడావి బాపురావ్, మాన్కుబాయి దంపతులకు నలుగురు సంతానంలో మూడో సంతానం మడావి తుకారాం. 1951 జూన్ 4న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం స్వగ్రామంలోని పాఠశాలలో పూర్తి చేసుకున్న ఆయన ఆదిలాబాద్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటిలో డిగ్రీ, పీజీతోపాటు ఉన్నత చదువులు చదివారు. తదనంతరం గ్రూప్-1 సాధించి వివిధ చోట్ల ఆర్డిఓ, సబ్ కలెక్టర్, ఐటిడిఏ ఇన్‌చార్జి పీఓగా ఇలా సుమారు పదిహేనేళ్లపాటు వివిధ హోదాల్లో పని చేసి ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి బాటలు వేస్తూ జిల్లాలో తొలి ఆదివాసీ ఐఎఎస్‌గా గుర్తింపు పొందారు. ఉన్న ఊరును కన్న తల్లిగా భావించిన మడావి తుకారాం ఆయన స్వగ్రామంలో ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేశారు. వివిధ అభివృద్ధి పనులు చేశారు. తన పని తీరుతో జిల్లా కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చారు. అనంతరం ఆయన అనారోగ్యంతో 29 నవంబర్ 1998లో మరణించారు. నేటికి ఆయన స్ఫూర్తితో ఆదివాసీ గిరిజన విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ముందుకు సాగుతున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ముందుకు

- అందరికీ పథకాలు అందేలా కృషి
- బీఆర్ఎస్ నాయకులు, జడ్పీటీసీ

అనిల్ జాదవ్



నవతెలంగాణ-బోథ్


ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామని, నియోజకవర్గానికి ఎక్కువ నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు, నేరడిగొండ జడ్పిటిసి అనిల్ జాదవ్ అన్నారు. 'మన నియోజకవర్గం' ప్రత్యేక సంచిక సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ప్రజల భాగస్వామ్యంతోనే సంక్షేమ పథకాలు విజయవంతమవుతాయని తెలిపారు. దళితులకు దళితబంధు, దళితబస్తీ, డబుల్ బెడ్ రూమ్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి జరుగుతోందన్నారు. రైతు సంక్షేమానికి పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఐదేళ్ల జడ్పిటిసి పాలనలో సాగు, తాగునీటి వనరుల అభివృద్ధికి కృషి చేశానన్నారు. రాష్ట్రంలోనే పేరుగాంచిన కుంటాల జలపాతం వద్ద రూ.50లక్షలతో గెస్ట్‌హౌస్, ప్రహరీ గోడ, మెట్లు, గార్డెన్ లాంటి వసతులు కల్పించి పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామని పేర్కొన్నారు. మండలంలో భారీ వర్షాలతో దాదాపు 20 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఉండేదని, ఆయా మారుమూల గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యాన్ని కల్పించామన్నారు. మండలంలోని వాంకిడి, కుంటాల, వెంకటాపూర్, మాదాపూర్ గ్రామాల్లో రూ.14కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణాలు పూర్తిచేసి సాగునీరు అందించేందుకు కృషి చేశామని తెలిపారు. కుప్టి ప్రాజెక్టు కొరకు రూ.740కోట్ల నిధులు మంజూరు చేయించి ప్రభుత్వం నిర్మించే విధంగా శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. రూ.18కోట్ల నిధులతో సావర్గాం, వెంకటాపూర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామన్నారు. వివిధ గ్రామాల్లో దేవాదాయ శాఖ నుంచి కోటి రూపాయలు తీసుకొచ్చి ఆలయాల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. బోరిగాం, నాగమల్లి, వెంకటాపూర్, వాగ్దారి గ్రామాలకు బీటీ రోడ్డు కోసం రూ.90కోట్ల నిధులు సమకూర్చి నిర్మించడం జరిగిందన్నారు. 2009 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్స్ రోడ్ నుండి బోథ్ వరకు, పొచ్చెర ఎక్స్ రోడ్ నుండి ఘన్‌పూర్ వరకు రూ.12 కోట్లతో డబుల్ బీటీ రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించామని, నియోజకవర్గంలోని ప్రజలు, యువ నాయకులతో సంబంధాలు పెంచుకొని ప్రజలతో మమేకమై ముందుకుపోతున్నానని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరద బాధితులకు ఆర్థిక సాయం చేయడంతో పాటు పేద గిరిజన కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటున్నామని పేర్కొన్నారు. అనిల్ అన్న యువసేన వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మేలు జరిగేలా చేస్తున్నామని తెలిపారు. తనపై నమ్మకంతో ఆదరిస్తున్న ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.

బీఆర్ఎస్ హామీలను విస్మరించింది

- టీపీసీసీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్

నవతెలంగాణ-తాంసి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. 'మన నియోజకవర్గం' ప్రత్యేక సంచిక సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. నూతన మండలాలను ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించకుండా పాలన కుంటుపడిందన్నారు. ఇప్పటి వరకు కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో కార్యాలయాలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలకు ప్రభుత్వ పరంగా జనాభా ప్రాతిపదికగా రూ.10లక్షల నుంచి రూ.15లక్షలు ప్రత్యేక నిధులు గ్రామాల అభివృద్ధికి ఇస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇంతవరకు చిల్లీగవ్వ కూడా ఇవ్వలేదని అన్నారు. కుప్టి ప్రాజెక్ట్ నిర్మిస్తామని ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పిన ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఎన్నికైన తర్వాత కుప్టి ప్రాజెక్ట్ ఊసేలేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మళ్లీ గుర్తుకు వస్తుందన్నారు. నియోజకవర్గంలో తొమ్మిది మండలాలు ఉంటే కేవలం ఒక్క గ్రామంలోనే డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందన్నారు. దళితబంధును అధికార పార్టీ కార్యకర్తలు, నాయకులే తీసుకున్నారని అన్నారు. మిషన్ భగీరథ నీళ్ల గ్రామానికి రావడం లేదని పేర్కొన్నారు. చెరువులకు మరమ్మతులు, పూడికతీత కోసం మిషన్ కాకతీయ పనులకు మంజూరైన నిధులతో ప్రభుత్వం పూర్తి స్థాయిలో పనులు చేయకుండానే బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. ఏ ఒక్క చెరువు రైతులకు ఉపయోగపడడం లేదన్నారు. గుత్తేదారులు, పార్టీ నాయకుల జేబులు నిండాయి తప్ప చెరువులు నిండలేదని తెలిపారు. చేసిన పనులకు సంబంధించి బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయని తెలిపారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన కూడా రైతులకు రుణమాఫీ చేయలేదని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన డిక్లరేషన్ అందరికీ ఉపయోగపడేలా ఉందని అన్నారు. ప్రజలకు తన వంతుగా సేవ చేసేందుకు పార్టీలోకి వచ్చానని స్పష్టం చేశారు.



నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు





నవతెలంగాణ-బోథ్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. 'మన నియోజకవర్గం' ప్రత్యేక సంచిక సందర్భంగా ఎమ్మెల్యే బాపురావు 'నవతెలంగాణ'తో ముచ్చటించారు.

తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఆనాడు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న తాను ఉద్యోగానికి రాజీనామా చేసి గులాబీ జెండా చేపట్టి ఉద్యమంలో పాల్గొని రెండు సార్లు బోథ్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. గతంలో ఎక్కడ చూసినా గుంతల రోడ్లు, సరిగా అందని ఆసరా పెన్షన్లు, గోండు గూడాలకు, లంబాడా తండాలకు గ్రామపంచాయతీలు లేక, నిధుల లేమి, కరెంటు కోతలతో జనం అల్లాడేవారు. పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో మొదటగా 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో పాటు సీడీపీ నిధులు రూ.18 కోట్లతో నియోజకవర్గంలో 952 అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

పర్యాటక స్థలాల అభివృద్ధికి...

కుంటాల జలపాతం వద్ద పర్యాటకులకు సౌకర్యాలు కల్పించేందుకు జలపాతం అభివృద్ధికి రూ.3కోట్ల81లక్షల నిధులు మంజూరు. రూ.9 కోట్లతో బోథ్ క్రాస్ రోడ్డు వద్ద అర్బన్ పార్క్ నిర్మాణం చేపట్టడం జరిగింది.

గ్రామపంచాయతీల అభివృద్ధికి...

నియోజకవర్గంలోని 114 గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 115 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి మొత్తం 229 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. అలాగే గోండుగూడాలతో పాటు లంబాడా తండాల్లో వెలుగులు నింపే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. జీఓ 32లో భాగంగా నూతన గ్రామ పంచాయతీలకు భవన నిర్మాణాల కొరకు ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20లక్షల చొప్పున 50 గ్రామ పంచాయతీలకు మంజూరు చేసి, నూతన భవనాలు నిర్మించామని తెలిపారు.

సాగు నీటికి నిధులు

రూ.368 కోట్లతో పిప్పలకోటి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కుప్టి ప్రాజెక్టు నిర్మాణానికి రూ.794.33 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. రూ.69 కోట్లతో 25 చెక్ డ్యామ్‌ల నిర్మాణం కొనసాగుతోందని పేర్కొన్నారు. 19 నూతన చెరువుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.

విద్యా రంగంలో అభివృద్ధికి పాటుపడ్డా...

నియోజకవర్గంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల-1, బీసీ వెల్ఫేర్-2, మైనార్టీ వెల్ఫేర్-1, ట్రైబల్ వెల్ఫేర్-1, పాఠశాలలు ఏర్పాటు చేసుకొని మారుమూల గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని చేపట్టి నియోజకవర్గ పరిధిలో 100 పాఠశాలలను ఎంపిక చేసుకొని, రూ.70,34,079తో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. వీటితో పాటు కేజీబీవీ భవనాలు, ఆశ్రమ పాఠశాలలు, ఎస్సీ, బీసీ, పీజీ హాస్టళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

దళితుల అభివృద్ధికి కృషి...

దళితబస్తీ పథకం కింద 1019 మంది లబ్ధిదారులకు రూ.111.27కోట్లతో 2554 ఎకరాలు భూమి పంపిణీ చేసి రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన ఘనత బోథ్ ఎమ్మెల్యేగా తనకే దక్కిందన్నారు. దళితబంధు పథకం ద్వారా మొదటి విడతలో 100 మంది లబ్ధిదారులకు రూ.10 లక్షల చొప్పున యూనిట్ల పంపిణీ చేశామన్నారు.

మరిన్ని నిధులు తీసుకొచ్చి నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తా...

నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆదరణతోనే రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేస్తానని స్పష్టం చేశారు.

బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

- గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్

నవతెలంగాణ-ఇచ్చోడ

బోథ్ నియోజకవర్గంలో గత 10 యేండ్లలో పాలకులు చేసిన అభివృద్ధి శూన్యమని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. గిరిజన గ్రామాల్లో ఉన్న సమస్యలు ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. 'మన నియోజకవర్గం' ప్రత్యేక సంచిక సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. నియోజకవర్గంలో సరైన రోడ్లు ఇప్పటికీ వేయలేదని అన్నారు. వర్షాలు వస్తే బయట ప్రపంచంతో సంబంధం లేకుండా గడిపే గ్రామాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రుల్లో సౌకర్యాలు కరువయ్యాయని అన్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలలకు, కళాశాలలకు రోడ్డు సౌకర్యాలు లేక విద్యార్థులు బురదలో వెళ్తున్న పరిస్థితి ఈ నియోజకవర్గంలో కన్పిస్తున్నాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో టాయిలెట్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. రైతులకు మార్కెట్ సదుపాయాలు లేవన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థలో ఉన్నా వాటి నిర్మాణానికి మోక్షం లేదని తెలిపారు. కేంద్రం ఇచ్చే నిధులతో చేసిన అభివృద్ధి తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద గా చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. ఒక్క కాళేశ్వరం నిర్మాణం తప్ప రాష్ట్రంలో ఎక్కడ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. ఉన్న ప్రాజెక్టులకు సైతం మరమ్మతులు చేపట్టలేదని పేర్కొన్నారు. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేటలో తప్ప రాష్ట్రంలో ఆశించిన అభివృద్ధి ఎక్కడా జరగలేదని అన్నారు.

ప్రజలకు సేవా కార్యక్రమాలు ...

ఆపదలో ఉన్న వారికి తన వంతు ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకుంటున్నానని సాకటి దశరథ్ అన్నారు. నిరుపేదలకు నిత్యావసరాలు తదితర సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వారికి చేయూతనిచ్చి ఆదుకుంటున్నామని తెలిపారు. నిరుపేద అమ్మాయిల పెండ్లిళ్లకు కానుకలతో పాటు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి విరాళాలు ఇస్తున్నామన్నారు. సమాజంలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి, తగిన సన్మానం చేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికి ఎక్కడ ఏ ఆపద వచ్చినా ముందుండి ఆదుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం వరదల్లో నష్టపోయిన వారికి నిత్యావసరాలు పంపిణీ చేపట్టి వారికి తోడుగా ఉంటున్నామని తెలిపారు. ప్రతి క్షణం ప్రజల మధ్య ఉండి వారి బాధలు, కష్టాలను దగ్గర నుంచి చూస్తున్నామని తెలిపారు. సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజలతో మమేకమై ముందుకు సాగుతూనే ఉంటానని స్పష్టం చేశారు.



ప్రకృతి అందం..బోథ్ సొంతం..

- అహ్లాదాన్ని పంచుతున్న జలపాతాలు
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి


కుంటాల జలపాతం

నవతెలంగాణ-ఇచ్చోడ

అందమైన అడవి అందాలు, జలజల పారే సెలయేర్లు, దట్టమైన అటవీ ప్రాంతాలు, ప్రకృతి రమణీయమైన వన్యప్రాణులు, ఎత్తైన కొండలు, ఆకాశం నుంచి జలధార సవ్వడులతో కిందకు దూకే అందాలను చూసే పర్యాటకులు తమను తామే మైమరిచిపోతారు. మరో కశ్మీర్ అందాలతో బోథ్ నియోజకవర్గం తన బంధాన్ని పెన వేసుకుంది.

అందమైన జలపాతం కుంటాల

బోథ్ నియోజకవర్గ పరిధిలోని నేరడిగొండ మండల కేంద్రం నుంచి 12కిలో మీటర్ల దూరంలో ఉంది. కుంటాల వద్ద కడెం నది సెలయేళ్లు 45మీటర్ల ఎత్తైన కొండ ప్రాంతం నుంచి ప్రవహించి, ప్రకృతి సోయాగాన్ని పంచుతోంది. దట్టమై అటవీ ప్రాంతంలో ఉన్న ఈ జలపాతం పర్యాటకులకు ఆనందాన్నిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కుంటాల ఒకటి. అదేవిధంగా ఈ జలపాతానికి ఒక ప్రత్యేకత ఉంది. జలపాతం ఒక పెద్ద బండరాయిపై నుంచి 45 మీటర్ల ఎత్తు నుంచి జలధారలు కిందకు దూకుతాయి. ఈ జలధారల పక్కనే బండాయిలో సోమేశ్వరాలయం ఉంది. ఆ ఆలయంలోకి వెళ్లాలంటే ముఖద్వారం చిన్న రంధ్రంలా ఉంటుంది. ఆలయం లోపలికి వెళితే అందులో 10మంది దర్శనం చేసుకునేందుకు వీలుంటుంది. మహాశివరాత్రి పర్వదినాన ఇక్కడ అనేక మంది భక్తులు సందర్శించి శివ దర్శనం చేసుకుంటారు. పూర్వం శకుంతల ద్విశంతుడు ఈ ప్రాంతంలో విహరిస్తూ, ప్రకృతి అందాలను ఆస్వాదించేవారని కుంటాల గ్రామ పూర్వీకులు చెబుతుంటారు. అందుకే శకుంతల పేరులోని కుంటాలను ఈ ప్రాంతానికి పేరుగా పెట్టినట్టు చెబుతుంటారు. జలపాతానికి దేశం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాల కింద జలపాత భాగం వరకు 322మెట్లు నిర్మించారు.

దేశంలోనే ఎత్తైన జలపాతం గాయత్రి

బోథ్ నియోజకవర్గ పరిధిలోని ఇచ్చోడ మండలం మేడిగూడ పరిధిలో గుండి గ్రామం ఉంది. ఈ గ్రామం నుంచి 2కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవిలో 366 అడుగుల ఎత్తుపై నుంచి రెండు కొండకోనల మధ్య నుంచి పాలనురుగులతో జాలువారుతూ, జలసవ్వడులతో పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ఈ జలపాతం వద్ద రెండు సార్లు జాతీయ స్థాయి రాఫెల్లింగ్ సాహస క్రీడా పోటీలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలతో ఈ ప్రాంతానికి దేశంలో ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

కనువిందు చేసే పొచ్చెర జలపాతం

బోథ్ నియోజకవర్గ కేంద్రం నుంచి 7కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారికి 10 కిలోమీటర్ల దూరంలో ఈ అందమైన జలపాతం ఉంది. తెలంగాణలోని అన్ని జలపాతాల్లోకెల్లా లోతైనది. ఇప్పటి వరకు లోతును కనిపెట్టలేదని స్థానిక ప్రజలు చెబుతుంటారు. ఈ ప్రదేశం చాలా ఏకాంతంగా సుందరమైన ప్రదేశం. వర్షాకాలంలో ఈ జలపాతం 20అడుగుల ఎత్తు నుంచి మధురమైన శబ్దాలతో పొంగిపొర్లుతు కిందకు ప్రవహిస్తుంది. సెలవు దినాలలో పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు.


పొచ్చెర జలపాతం


గాయత్రి జలపాతం

కనకాయి జలపాతం

బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామ సమీపంలో కనకాయి జలపాతం ఉంటుంది. ఈ జలపాతాన్ని కనకదుర్గ జలపాతం అని కూడా అంటారు. ఇది మూడు జలపాతాల సంగమంగా ఉంటుంది. ఒకదాన్ని కనకాయి జలపాతం అని, రెండో దాన్ని బండ్రేవు జలపాతం అని, మూడోదాన్ని చీకటిగుండమని పిలుస్తారు. వందల అడుగుల ఎత్తైన కొండల వరుస శిఖరాల మధ్య భాగం నుంచి నింగి నుంచి నేలకు దూకే సుందర దృశ్యం నయనానందంగా ఉంటుంది. ఈ జలపాతం కాకతీయ రాజుల కాలం నుండే వెలుగులోకి వచ్చినా అటవీ ప్రాంతంలో ఉండటంతో అంత ప్రాచుర్యంలోకి రాలేకపోయింది.


కనకాయి జలపాతం

పోడుకు మోక్షం..గిరిజనుల్లో హర్షం..!

- హక్కుపత్రాల జారీతో లబ్ధిదారుల్లో ఆనందం
- ఏండ్ల నాటి సమస్యకు లభించిన పరిష్కారం
- ఉమ్మడి జిల్లాలో 37,401మందికి ప్రయోజనం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సుధీర్ఘకాలంగా అపరిష్కృతంగా మిగిలిపోయిన పోడు భూముల సమస్యకు పరిష్కారం లభించింది. పోడు భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసులకు ఆ భూమిపై హక్కులు లభించాయి. ఇటీవల సీఎం కేసీఆర్ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటకు వచ్చిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పోడు భూములకు హక్కుపత్రాల పంపిణీ ప్రక్రియను ఇక్కడ్నుంచే ప్రారంభించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉమ్మడి జిల్లాలో అర్హులైన గిరిజనులు 37,401మందికి పోడుపట్టాలు జారీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీటిని వారం రోజుల్లో ఆయా మండలాల వారీగా అధికారులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. హక్కుపత్రాలు పొందిన వారికి ప్రభుత్వం తొలి విడత పెట్టుబడి సాయం అందజేస్తామని కూడా ప్రకటించింది. దీంతో ఏండ్లుగా పోడు పట్టాల కోసం పోరాడుతున్న గిరిజనుల సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపించడం లబ్ధిదారుల్లో ఆనందం నింపింది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూముల అంశం ప్రధానంగా ఉండేది. అనేక మంది ఆదివాసీ గిరిజనులు వారి తాతముత్తాతల కాలం నుంచి అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కానీ సంబంధిత భూములకు పట్టాలు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనం పొందలేకపోయారు. బ్యాంకు రుణాలు, రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమాతో పాటు పంట కొనుగోళ్లు..అమ్మకాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూములు దున్నడం..పంటలు పండించేది వారేనైనా హక్కుపత్రం లేకపోవడంతో ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమయ్యారు. దీంతో పోడు భూములకు పట్టాలు జారీ చేయాలని అనేక ఏండ్లుగా ఉద్యమించారు. గిరిజన సంఘాలతో పాటు ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు వీరికి బాసటగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హక్కుపత్రాలు జారీ చేస్తామని భరోసా ఇచ్చారు. కానీ కాలయాపన జరగడంతో ఆదివాసీ గిరిజన సంఘాలు, గిరిజనులు పలుమార్లు ఉద్యమాలు చేపట్టారు. అనేకసార్లు గిరిజన సాగుదారులు, అటవీ అధికారుల మధ్య ఘర్షణలు నిత్యకృత్యమయ్యేవి. ఈ ఘర్షణల్లో పలువురు ఆదివాసీ గిరిజనులు జైలుకు వెళ్లిన సందర్భాలు ఉండగా.. అటవీ అధికారులకు గాయాలైన ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా కిందటి నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన లబ్ధిదారులకు హక్కుపత్రాలు పంపిణీ చేయడంతో ఏండ్ల నాటి సమస్యకు పరిష్కారం లభించింది.



ఉమ్మడి జిల్లాలో 37,401మందికి లబ్ధి

ఆదివాసీ గిరిజనులకు ప్రభుత్వం పోడు భూములకు హక్కుపత్రాలు జారీ చేయడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 37,401మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరింది. ప్రభుత్వం జిల్లాలో 1,03,896 ఎకరాలకు హక్కుపత్రాలు జారీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో 31,683 ఎకరాలకు గాను 12,222మందికి హక్కుపత్రాలు జారీ చేయగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 47,138 ఎకరాలకు గాను 15,519మందికి, నిర్మల్ జిల్లాలో 20,051 ఎకరాలకు గాను 7257మందికి, మంచిర్యాల జిల్లాలో 5024 ఎకరాలకు 2403మందికి హక్కుపత్రాలు జారీ చేశారు. త్వరలోనే వీరికి రైతుబంధు డబ్బులు కూడా ఖాతాల్లో జమ కానున్నాయని అధికారులు చెబుతున్నారు. వీటితో పాటు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు గిరిజన లబ్ధిదారులకు దక్కనుండటంతో వారిలో హర్షం వ్యక్తమవుతోంది.

అభివృద్ధిలో బోథ్ నియోజకవర్గం వెనుకబాటు



నవతెలంగాణ-ఇచ్చోడ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బోథ్ అభివృద్ధిలో వెనుకబడిందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్ ఆరోపించారు. 'మన నియోజకవర్గం' ప్రత్యేక సంచిక సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. గత పదేండ్లలో ప్రతి పేదవాడికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారన్నారు. ఇప్పటికి ఒకటి, రెండు గ్రామాలు మినహా ఏఒక్క గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చెపట్టలేదని తెలిపారు. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదని అన్నారు. ఫ్లోరైడ్ వాటర్ తాగి తీవ్ర అనారోగ్యాలకు గురైతున్న పరిస్థితి గిరిజన ప్రాంతాల్లో కన్పిస్తోందని పేర్కొన్నారు. రేషన్ కార్డులు అందక సంక్షేమ పథకాలకు నోచులేకపోతున్నారని అన్నారు. మిషన్ భగీరథ పేరుతో గ్రామాల్లోని సీసీ రోడ్లన్నీ అధ్వాన్నంగా మారాయని తెలిపారు, కుప్టి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకపోవడంతో నీరంతా వృథాగా కడెం ప్రాజెక్టుకు వెళుతోందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్, సిరికొండ, బజార్‌హత్నూర్ మండలాల్లో ఆయకట్టు పెరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక కిరాయి భవనాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ఉన్న కొన్ని కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గడపగడపకు కాంగ్రెస్ అమలు చేసే పథకాలను వివరించి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆరుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శుక్రవారం 04 ఆగస్టు 2023
1

మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ

జైపూర్: తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పంట రుణాల మాఫీ ప్రకటించారని ఎంపీపీ గోదారి రమాదేవి లక్ష్మణ్, జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి తెలిపారు. గురువారం గ్రామాల వారిగా సీఎం కేసీఆర్ చిత్రపటాలకు స్థానిక నాయకులతో కలిసి రైతులు పాలాభిషేకం చేశారు. రైతు శ్రేయస్సు కోరి తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీల వారిగా సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం చేసి రైతులు రైతు రుణమాఫీ ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-తలమడుగు

తహసీల్దార్‌గా పనిచేసి మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్తున్న వనజారెడ్డిని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్‌రావు, వెంకన్న యాదవ్, సొసైటీ డైరెక్టర్ నల్ల పద్మాకర్‌రెడ్డి, యూత్ నాయకులు రావుల ప్రేమేందర్, ఆదివాసి నాయకుడు దేవరావు పాల్గొన్నారు.



మన ఊరు మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి చేపట్టిన మన ఊరు మన బడి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) దీపక్ తివారి ఆదేశించారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ రామ్మోహన్‌రావుతో కలిసి మన ఊరు మనబడి పనులకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు పాఠశాలల్లో పనుల ఆలస్యంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఊరు మన బడి ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మరమ్మత్తులు పూర్తికాని పాఠశాలల మరమ్మతులు పూర్తి చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. జాతీయ ఉపాధి హామీ కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మిషన్ భగీరథ ద్వారా మంచినీటి నల్లాలు బిగించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు కార్మిక గర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నిర్మల్

హైదరాబాద్‌లో శుక్రవారం జరిగే కార్మిక గర్జన ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కె.రాజన్న అన్నారు. గురువారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమవేశంలో మాట్లాడారు. బీడీ కార్మికుల జీవన భృతి అమలు, కనీస వేతనాల జీవో, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ పెంపుదలకై భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఆగస్టు 4న హైదరాబాదులో కార్మిక గర్జనను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో, రంగాల్లో, సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులు కదిలి రావాలని కోరారు. కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, పైగా కార్మిక హక్కులను హరించడానికి కార్మికులు పోరాడకుండా నియంత్రించడానికి పెట్టుబడుదారులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేసిన సిబిటి సిఫార్సు చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పదవి విరమణ చేసిన వ్యక్తి జీవించడానికి ప్రస్తుత పెన్షన్ ప్రతి ఒక్కరికి రూ.6వేలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాపాడాలని, ఉద్యోగ భద్రత కనీస వేతనాల జీవోను సవరించాలని, పలు డిమాండ్లపై జరిగే కార్మిక గర్జనను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ రామలక్ష్మణ్, ఎం. బక్కన్న కే.లక్ష్మి, ఎండి. గఫూర్ ఎస్. గంగన్న పాల్గొన్నారు.

నులిపురుగు మందు బిల్లలు విధిగా వేయించుకోవాలి



నవతెలంగాణ-జైపూర్

ఏడాది వయస్సున వారి నుండి మొదలు 19 సంవత్సరాల వయస్సు గల వారందరు విధిగా నులిపురుగు మందు బిల్లలు వేసుకోవాలని మండల వైద్యాధికారి అనిల్‌కుమార్ అన్నారు. జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాల వారీగా నులిపురుగు నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గల పిల్లలకు మందు బిల్లలు పంపిణీ చేయగా ఈ నెల 10న మరోమారు నులిపురుగు మందు బిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్, భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3,947 మందికి నులిపురుగు మందు బిల్లలు పంపిణీ చేయాల్సి ఉండగా 3,549 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

నవతెలంగాణ-ఖానాపూర్

పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్‌నగర్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ డెలివరీ అయిన గంటలోపు తల్లిపాలు పట్టడం వల్ల కొలెస్ట్రామ్ అనే విటమిన్ బిడ్డకు అందుతుందని అన్నారు. అంతేకాకుండా బిడ్డ భవిష్యత్తులో ఎదగడానికి శక్తిని కలిగి ఉండడం తల్లిపాలలో అనేక రకమైన విటమిన్లు మినరల్స్ కలిగి ఉంటాయన్నారు. తల్లపాల వల్ల బిడ్డ చురుకుగా ఉంటుందన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గర్భిణీలకు సీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చందురాణి, గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

ఎంపీపీ నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని చించుఘాట్ గ్రామంలో గురువారం వరద ముంపుతో నష్టపోయిన కుటుంబాలకు 20కిలోల బియ్యం చొప్పున ఎంపీపీ గండ్రత్ రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులను, పేద ప్రజలను ఆదుకుంటోందన్నారు. అనంరతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్ర శ్యామ్‌రావు, డిసిసిబి డైరెక్టర్ పరమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ జిట్టా రమేష్, మార్కెట్ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మి రాజు, వైస్ చైర్మన్ బొమ్మ కంటి రమేష్, మెట్టు ప్రహ్లాద్, సెవ్వ జగదీష్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు ప్రయివేటు పాఠశాలలో గురువారం సొనాల ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది జాతీయ నులిపురుగులు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండటం కోసం ప్రతి సంవత్సరం ఈ మాత్రలను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, ఆసుపత్రి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్(జి) తహసీల్దార్‌గా కె.గజానంద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీకాంత్ బదిలీపై నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ సుమతీ, ఆర్ఐ వేణుగోపాల్, సర్వేయర్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి సాయికిరణ్, సిబ్బంది ఫిర్దోస్, రవి, కల్యాణి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ సభ్యుడికి సన్మానం

బోథ్ : ఇటీవల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన కాంబ్లే భీమ్‌రావును గురువారం సోనాల మండల కేంద్రంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోలంకి సకారాం, విఠల్, ప్రదీప్, భీమన్న, అజయ్, రాథోడ్ నూర్‌సింగ్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు



నవతెలంగాణ-ముధోల్

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల్లో కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయటం హర్షణీయమన్నారు. రైతుల కోసం బీఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. అలాగే మండలంలోని ఎడ్ బిడ్, చించాల, బోరిగాం, చింతకుంట తదితర గ్రామాల్లో రైతులు, బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, పోతన్నయాదవ్, బాబన్న, గోపి, సమీ, రవీందర్‌రెడ్డి, దిగంబర్, రాజేందర్‌రెడ్డి, మురళీ, బషీర్, విశ్వంబర్, దర్మేందర్ పాల్గొన్నారు.

బాసర : సీఎం రైతుల పక్షపాతి అని సర్పంచ్ లక్ష్మణరావు అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద కేసీఆర్, ఎమ్మెల్యే విట్టల్‌రెడ్డి చిత్రపటాలకు బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి రైతును రాజు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీదరెల్లి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్‌గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్‌రావు, డైరెక్టర్ రమేష్‌రావు, బిఆర్ఎస్ కన్వీనర్ కొర్వా శ్యామ్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ, మాజీ ఉపసర్పంచ్ లాల్ మియా, మాజీ ఎంపీటీసీ బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు

తలమడుగు : సుంకిడిలో కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వేంకటేశ్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్‌కు మండల రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్తుతో పాటు రైతు బీమా రైతుబంధు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి, జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఝరి పిఎసిఎస్ చెర్మెన్ వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మగ్గిడి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు రాంబాయి, సర్పంచ్ మహేందర్ యాదవ్, ఖోడద్ సర్పంచ్ ఆనంద్, ఉమ్డం సర్పంచ్ కంది పొచ్చుబాయి, పల్లి సర్పంచ్ రమేష్‌రెడ్డి, ఉమ్రి సర్పంచ్ గోపాల్, ఆర్లి సర్పంచ్ కిష్టన్న, బిఆర్ఎస్ నాయకులు ఆశన్న యాదవ్, లక్ష్మణ్, మాధవ్‌రావ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : మావల మండలం వాఘపుర్‌లో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతులు, బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రోకండ్ల రమేష్ మాట్లాడారు. కొట్లాడి తెచ్చిన తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీకి శ్రీకారం చుట్టారన్నారు. రైతులు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నల్ల రాజేశ్వర్, దర్శనాల ఏవన్, చందాల రాజన్న, గోవర్ధన్‌రెడ్డి, నారాయణ, రాగం గోవర్ధన్, అశోక్, గంగుల కిరణ్, విజయ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతులు, నాయకులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాట మీద నిలబడే చేతల ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, రైతు బాంధవుడు కేసీఆర్ అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దుర్వె సుభాష్ పటేల్, ఆత్మ చైర్మెన్ నరాల రవీందర్, మాజీ కన్వీనర్ మెరాజ్, వైస్ ప్రెసిడెంట్లు ముస్తఫా, వెంకటేష్, రాథోడ్ ప్రవీణ్, మహేందర్‌రెడ్డి, దాసరి భాస్కర్, ఆర్గుల గణేష్, గంగారెడ్డి, శంకర్, రషీద్, సుభాష్, రవి, గంగారాం పాల్గొన్నారు.



ఆదిలాబాద్ రూరల్ : వాఘాపూర్‌లో..



ఇచ్చోడ

పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి


ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి


- ఆదిలాబాద్, నిర్మల్‌లో పిల్లలకు మాత్రలు వేసిన కలెక్టర్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కొలాం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ నిలుపురుగుల నిర్మూలన కార్యక్రమం ఆగస్టు 3 నుండి 10 వరకు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. నులిపురుగులు వలన పిల్లలో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక సమస్యలు రావడం జరుగుతుందని, వాటిని అరికట్టేందుకు వైద్య సిబ్బంది ద్వారా ఈ మాత్రలను నేటి నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లోను చదువుతున్న విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 1-19 వయసు గల 1,92,725 మంది పిల్లలను గుర్తించడం జరిగిందని, వీరికి ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, వైద్యసిబ్బంది ద్వారా మాత్రలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్, అధికారులు ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారిణి మిల్కా, అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా.సాధన, ఏటిడిఓ నిహారిక, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్ : నులి పురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల సోఫీనగర్‌లో కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులకు మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పిల్లలు నులిపురుగుల బారిన పడడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మీద, ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం పడుతుందన్నారు. ముఖ్యంగా పోషకాహార లోపం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లల్లో నులిపురుగుల సంక్రమణను నియంత్రించడానికి, అడ్డుకోవడానికి అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల వయసున్న ప్రతి ఒక్కరు ఈ మాత్రలను వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ ధనరాజ్, డీఈఓ డాక్టర్ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నయనరెడ్డి, ఎన్‌సీడీ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా పౌర సంబంధాల అధికారి తిరుమల, ప్రిన్సిపాల్ గంగాశంకర్, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి రవీందర్, డాక్టర్ ప్రియాంక, సిహెచ్ఓ గిరిబాబు, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





ఏడాది చివరినాటికి మరో నాలుగు కొత్త గనులు

- 90 శాతం పనులు పూర్తి : సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టనున్న నాలుగు ఓపెన్‌కాస్ట్ గనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి ప్రారంభించాలన్న కృత నిశ్చయంతో ఉంది. ఈ గనుల నుండి వచ్చే ఏడాది 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలన్న సంకల్పంతో ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం చివర్లో ప్రారంభించాల్సిన ఓడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకు, వీకే కోల్ మైన్ కొత్తగూడెం, రోంపెడు ఓపెన్‌కాస్ట్ గని ఇల్లందు, గోలేటీ ఓపెన్‌కాస్ట్ గని బెల్లంపల్లి ఏరియాలకు సంబంధించిన అన్ని అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. నైనీ బొగ్గు బ్లాకుకు సంబంధించిన అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో అక్కడ నిర్మించాల్సి ఉన్న రైల్వే సైడింగ్, ఈ ఏడాది చివరి నుంచి ఉత్పత్తి అవుతున్న బొగ్గును రైల్వే సైడింగ్ వరకు రవాణా జరపటానికి సంబంధించిన కాంట్రాక్టు పని తదితర విషయాలపై చర్చించారు.



వచ్చే ఏడాది పూర్తి స్థాయిలో ఈ గని నుండి నిర్దేశిత లక్ష్యం 100 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి వుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో ప్రారంభించనున్న వీకే కోల్‌మైన్, ఇల్లందు ఏరియాలో ప్రారంభించనున్న రొంపేగు ఓపెన్‌కాస్ట్ గనులకు సంబంధించి ఇంకా రావాల్సివున్న అటవీ అనుమతులను అక్టోబర్ నాటికి సాధించాలని సూచించారు. వచ్చే ఏడాది వీకే కోల్‌మైన్ నుండి 40 లక్షల టన్నులు, రొంపేడు ఓసీ నుండి 20 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించాలని తెలిపారు.

సోలార్ విద్యుత్ యూనిట్ సిస్టం సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-జైపూర్

గృహావసరాలను తీర్చుకోవడంతో పాటు అదనపు విద్యుత్‌ను అమ్ముకోవడం కోసం ఉపయోగపడే సోలార్ విద్యుత్ యునిట్ సిస్టంను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మేడి సునిత తిరుపతి తెలిపారు. టీఎస్ రెడ్‌కో సోలార్‌తో పాటు స్త్రీనిధి సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం కానుకూరు గ్రామంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా పరిధిలో ఎంపిక కాబడిన జైపూర్ మండలం కానుకూరు, నెన్నెల మండలం గొల్లపల్లిలో సోలార్ కంపెనీ వారు సబ్సిడీపై విద్యుత్ యూనిట్స్ ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం స్త్రీ నిధి సంస్థ నుండి రుణ సదుపాయం పొందే అవకాశం ఉంది. గృహ వినియోగ సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు టీఎస్ రెడ్‌కో సబ్సిడీతో పాటు ఐదేండ్ల వారంటీ కూడా అందిస్తున్నట్టు రెడ్‌కో మేనేజర్ నివ్రత్తి తెలిపారు. ఐదేండ్ల వారంటీతో అందిస్తున్న గ్రూప్ టాప్ సోలార్ ఏర్పాటు కోసం స్త్రీనిధి సంస్థ లేదా టీఎస్ రెడ్‌కో సంస్థను నేరుగా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, టీఆర్ఎస్ నాయకులు గోదారి లక్ష్మణ్‌తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

దీక్షలకు సాకటి దశరథ్ మద్దతు



నవతెలంగాణ-బోథ్

నియోజకవర్గ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు గురువారం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు నిజాం కాలంలో అన్ని శాఖల ప్రధాన కార్యాలయాలు తాలూకా కేంద్రంలో ఉండేవని, ప్రస్తుతం కనీస సౌకర్యాలు లేక అసలు నియోజకవర్గ కేంద్రమేనా అనే దీన స్థితిలో ఉందన్నారు. చేతకాని ప్రజాప్రతినిధులు, నాయకులే దీనికి కారణమన్నారు. బోథ్ ప్రాంతాన్ని కేవలం రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప ఇక్కడ అభివృద్ధి ఆమడదూరంలో ఉందన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే మానాజీ, బోథ్ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిత్తె, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుభాష్ సూర్య, ప్రధాన కార్యదర్శులు లాడేవార్ తుకారాం, చబంతుల కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకటేష్, నాయకులు మనాల శేఖర్, రంజిత్ సింగ్, బోరే రవీందర్, బారే భోజన్న, బడాల శ్రీకాంత్ ఆనందపు రవితేజ, ఒస సాయి, కార్తిక్ యాదవ్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై ఎందుకింత వివక్ష



నవతెలంగాణ-ఇచ్చోడ

పంచాయతీ కార్మికుల సమస్యలంటే ఎందుకంత వివక్ష అని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మె 29వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆకులపై పేలాలు వేసుకొని తింటూ నిరసన తెలిపారు. సమ్మెకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ మండల, జిల్లా కమిటీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 29 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని, ఇకనైన ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజధానిలో నిరసన చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్లు పాలేపు గణేష్, బరుకుంట సుభాష్, పంచాయతీ కార్మికులు రాజేశ్వర్, మచ్చ నారాయణ, అరెపల్లి అంజయ్య మండల అధ్యక్షుడు రవి, పట్టణ అధ్యక్షుడు దుబాక చందు, ఎమ్మెస్ఎఫ జిల్లా కోకన్వీనర్ పసుల శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి సుంకే అనిల్, నల్ల గంగన్న, దర్శనాల పోశెట్టి, శ్రీకాంత్ దుబాక, రామగిరి రాజేశ్వర్ పాల్గొన్నారు.

లోక దేవుబాయి జ్ఞాపకార్థం అన్నదానం

నవతెలంగాణ-తలమడుగు

రుయ్యాడి గ్రామానికి చెందిన మాజీ విజయ డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి తల్లి దేవుబాయి జ్ఞాపకార్థం గురువారం రిమ్స్‌లో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దేవుబాయి మనమడైన లోక విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నానమ్మ జ్ఞాపకార్థం అన్నదానం చేస్తున్నామన్నారు. రిమ్స్‌కు వైద్యం కోసం మైళ్ళ దూరం నుండి ఎంతోమంది పేదలు వస్తున్నారని తెలిపారు. వారి కోసం అన్నదానం చేశామన్నారు.



మంత్రులు, ఎంపీలకు వికలాంగుల వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



వికలాంగులకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో కేంద్రం మంత్రి రాందాస్ అతవాలే, శోభ, ఎంపీలు బండి సంజయ్, సోయం బాపురావులను గురువారం కలిసి వినతిపత్రాన్ని అందించారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు ప్రహ్లాద్ రాథోడ్, బావునే నగేష్, ముత్యాల సురేష్, ఉగ్గే నానయ్య, నరేందర్, సత్యనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



మండల కేంద్రంలోని బుడగ జంగం ఈశ్వరి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు కుచాడి శ్రీహరి రావు మృతురాలి కూతురు పోషణకు ఆమె కుటుంబ సభ్యులకు గురువారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అధైర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈటెల శ్రీనివాస్, శ్రీకాంత్, ముద్రపోయిన వినేష్, పృథ్వీరాజ్, సమ్మెట రవి, వడ్ల శ్రీనివాస్, లక్కల రజినీకాంత్, సలకం పోశెట్టి, శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యురాలు రాజమణి, గంగారాం ఉన్నారు.

బిక్షాటన చేస్తూ కార్మికుల నిరసన



నవతెలంగాణ-బోథ్

బిక్షాటన చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో గురువారం మండల కేంద్రంలో కార్మికులు బారీ ర్యాలీ నిర్వహించి, దుకాణ సముదాయాల్లో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-సిరికొండ



పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పోచంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్(కే) గ్రామానికి చెందిన సుశీల(20) వివాహిత, తన పంట పొలంలో జూలై 26న పురుగులమందు తాగి పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్టు తెలిపారు. కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేదని, ఎన్ని ఆస్పత్రులలో చూపించిన నయం కాలేదని, కడుపు నొప్పి ఎక్కువ కావడంతో పురుగులమందు తాగి మృతి చెంది ఉండవచ్చని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

ఎంపీ సోయం బాపురావుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్

ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావుపై చర్యలు తీసుకోవాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాదవ్ అశోక్ నాయక్, జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. గురువారం ఎస్పీ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గిరిజన, లంబాడాల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని అన్నారు. మణిపూర్ కుకీలు మాదిరిగానే ఆందోళన చేస్తామని హెచ్చరించినందువల్ల రాష్ట్రంలో తెగల మధ్యన కులాల మధ్యన ఉద్యేశపూర్వకంగానే చిచ్చుపెట్టి విధ్వంసాలు సృష్టించాలని చూస్తున్నారని అన్నారు. వెంటనే ఎంపీ సోయం బాపురావుపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాణావత్ సిద్ధార్థ నాయక్, సూర్యకాంత్ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-బోథ్

జిల్లాలోని గత 18రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలతో పత్తి, సోయాబీన్, పంటలకు దెబ్బతిని భారీ నష్టం వాటిల్లిందని జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొర్ల రాజు యాదవ్ అన్నారు. గురువారం బోథ్ బస్టాండ్ అవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వాగుల పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములు మట్టి కొట్టుకుపోయి చేనులో కాలువలు పడి ఇసుక మేటలు వేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలకు సర్వే నిర్వహించి, దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.30 వేలు, భూమి చదును చేసుకునేందుకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధే విధంగా రైతులకు విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై ఇప్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఖరీఫ్‌లో తీసుకున్న రుణాలు వెంటనే మాఫీ చేసి తిరిగి రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు రూ.5లక్షల సాయం తక్షణమే అందించాలని అన్నారు. లేని యెడల బీజేపీ పోరాటం ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పనులు పరిశీలించిన స్వచ్ఛసర్వేక్షణ్ బృందం

నవతెలంగాణ-ముథోల్

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయ బృదం సభ్యులు గణేష్, వెంకటేష్ గురువారం మండలలోని తరోడా, చించాల, గ్రామంలో స్వచ్ఛ గ్రామీణ్ సర్వేక్షణ్‌కు సంబంధించి పనులను పరిశీలించారు. మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, కంపోస్టు యార్డులను పరిశీలించారు. పారిశుధ్య పనులను పరిశీలించి పంచాయత్ అధికారులతో మాట్లాడారు. ఎవరూ ఆరుబయట మల విసర్జన చేయడం లేదని, ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకున్నామని గ్రామస్తులు అధికారులకు తెలిపారు. కేంద్ర బృందంతో డిఆర్‌డివో విజయలక్ష్మి, డీఎల్పీవో శివకృష్ణ, ఎంపీడీవో సురేష్ బాబు, గోపాలకృష్ణ, నాగ్‌నాథ్, యంపీవో అమీర్‌ఖాన్, ఏపీవో శిరీష, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు సంగీత మరిబా, శ్వేత రవికిరణ్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఆర్జీయూకేటీ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-బాసర

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆర్జీయూకేటీ విద్యార్థులు ఎంపికైనట్లు గురువారం యూనివర్సిటీ క్రీడల ముఖ్య అధికారి ప్రభాకర్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలో అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో అండర్ 16 అండర్ 18 అండర్ 20 బాల బాలికల విభాగాలలో విజయం సాధించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంపై వైస్ ఛాన్సలర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్ విద్యార్థుల కు అభినందనలు తెలిపారు. ఈ నెల ఏడవ తేదీన హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థులు పాల్గొనున్నట్లు తెలిపారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా, మేనిఫెస్టోలో లేని హామీలను సైతం అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరవై మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు పదిహేను వేల మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకుంటే 12 వేల 445 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ పూర్తయిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు ఇమ్రాన్, అశోక్ స్వామి, కొండ గణేష్, పండ్ల శ్రీను, సాయి ప్రణయ్, సాజిదోద్దీన్, సంజయ్, ఏజాజ్ పాల్గొన్నారు.

జిల్లాను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- కేంద్రం జిల్లాకు రూ.500 కోట్లు కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటలకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. రోడ్లు, రహదారులు దెబ్బతిన్నాయని, పలు గ్రామాల్లో ఇండ్లు కూలిపోయాయని తెలిపారు. ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో ఒకరు మృతి చెందారని, సుమారు జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. వందలాది ఇండ్లు కూలిపోయాయని, ప్రత్యేకంగా ఏజెన్సీలో నష్టం తీవ్రంగా ఉందన్నారు. పంటలు కోతకు గురికావడంతో పాటు ఇసుక మేటలు వేశాయని జిల్లాధికారులు వెంటనే వరద నష్టంపై సర్వేలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపధికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో పేదలు, దళితులు, గిరిజనులు ఎక్కువ ఉన్నందున శాశ్వత చర్యలకు అదనంగా నిధులు కేటాయించాలని అన్నారు. కేంద్రం జిల్లాకు వరద సాయం కింద రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.40వేల పంట నష్టపరిహారం ఇవ్వాలని కోతకు గురైన, ఇసుక మేటలు పెట్టిన పొలాలకు అదనంగా ఎకరానికి రూ.50వేలు ఇవ్వాలన్నారు. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు రూ.2లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. నష్టపోయిన కుటుంబాలకు దళితబంధు, పక్కాఇండ్లు ప్రభుత్వ పథకాలు అందజేయాలని పేర్కొన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి రూ.5లక్షలతో పక్కా ఇండ్లు కట్టించాలని పాక్షికంగా దెబ్బతిన్న వారికి రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి నెల రోజులకు సరిపడా నిత్యావసర తిండి సామాగ్రి అందించాలన్నారు. దెబ్బతిన్న జాతీయ రహదారులను, భవనాలు, ట్రాన్స్‌ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలు, తీగలను పునరుద్ధరించాలన్నారు. తెగిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను పరిష్కరించి, పరిశుభ్రతను పునరుద్ధరించాలని అన్నారు. ఆదిలాబాద్ మండలం బూర్నూర్ గ్రామంలో రాళ్లవానతో దెబ్బతిన్న పంటలకు, ఇండ్లకు, నేలకూలిన చెట్లకు ప్రత్యేక సాయం అందించాలన్నారు. చాందా(టి)లో వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన దళితుడు షిండే దశరథ్ తండ్రి నారాయణకు రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా, ప్రభుత్వ పథకాల కింద సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు లంక రాఘవులు, జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు మంజుల పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు కనీస కూలి పెంచాలి



నవతెలంగాణ-నిర్మల్

వ్యవసాయ కార్మికులకు కనీస కూలి పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొప్పని పద్మ అన్నారు. గురువారం కార్మికశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస కూలి చెల్లించడం లేదన్నారు. ఒకవైపు ధరలు మండిపోతున్నాయని, నిత్యావసర వస్తువులు కొనలేని పరిస్థితిలో వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామాలలో వ్యవసాయ మహిళా కూలీలకు రోజుకు రూ.200, మగవారికి రూ.500 మించి రావడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు కనీస కూలీ రోజుకు రూ. 600 చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి బి.సత్యనారాయణ, టి.ముత్తన్న, జిల్లా ఉపాధ్యక్షులు గైని మురళీమోహన్, జిల్లా కమిటీ సభ్యులు సుంచుల నారాయణ, డివిజన్ నాయకులు బరికుంట గంగారాం, నాయకులు పోతన్న, నిమ్మ రాజన్న, అశోక్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై ఐక్య పోరాటానికి సిద్ధం

- జేపీసీ ఏర్పాటుకు జర్నలిస్టుల తీర్మానం
- పలు అంశాలపై సుదీర్ఘ చర్చ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉంటూ పోరాడతామని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మేడపట్ల సురేష్ అన్నారు. జిల్లాకేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో గురువారం జర్నలిస్టులు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు విషయమై సుదీర్ఘంగా చర్చించి, పలు తీర్మానాలు చేశారు. డిమాండ్ల సాధన కోసం చేపట్టాల్సిన భవిష్యత్ కార్యచరనపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు మేడపట్ల సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్ల సాధన కోసం రానున్న ఆదివారం జేఏసీ ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలిపారు. జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ సమితి ద్వారా డిమాండ్లను సాధించుకునేందుకు పోరాడతామని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఏండ్లుగా ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాలను వెంటనే కేటాయించడంతో పాటు పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.



సమావేశంలో జర్నలిస్టులు దేవేందర్, మోయిజ్, వెంకటేష్, బేగ్, సింహాచలం, అరుణ్, రామన్న, అజయ్, అస్మత్, మహేష్, దీపక్ పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్

నవతెలంగాణ-ఖానాపూర్

విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతోందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ అన్నారు. గురువారం ఖానాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీసాయి బాలాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జీపుజాత కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల సంరక్షణ ప్రభుత్వ విద్యా పరిరక్షణకే ఈ నెల 7న ఖానాపూర్ జూనియర్ కళాశాల నుంచి సమరభేరి జీపుజాత ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని గత అనేక సందర్భాల్లో సీఎం హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ కేవలం మాటలకే పరిమితం అవ్వడం చాలా బాధాకరమని అన్నారు. ఖానాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు నష్టపోతున్నారనీ అన్నారు. చదువు చదవాలన్న ఆర్థిక సోమత లేకపోవడం దూరం వెళ్లలేక చదువు మధ్యలోనే మానేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా బడుగు బలహీన పేద విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న స్కాలరిషిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెంచినటువంటి మెస్, కాస్మటిక్, చార్జీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. సమరభేరి జీపుజాత ఐదు రోజుల పాటు కొనసాగుతుందని 11న ముదోల్‌లో ముగింపు సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, కళాశాల విద్యార్థులు మదన్, ఆదిత్య, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అధికారపార్టీకి అనుకూలంగా నడుస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారిలోని పశువధశాలతో కాలనివాసులు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గతంలో కాలనివాసులతో కలిసి నిరసన తెలపగా 45 రోజుల్లోగా వేరే చోటకి తరలిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కానీ ఇప్పటి వరకు తొలగించలేదన్నారు. పశువధశాలను తొలగించాలని 15 రోజుల కింద మరోసారి నిరసన తెలుపగా అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించగా, దానిని అక్కడ నుంచి తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ కమిషనర్ ఎవరి ఒత్తిడితో స్పందించడం లేదని ప్రశ్నించారు. స్థానిక కాలనీవాసులకు ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాలనివాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వస్తున్నా మీకోసం పాదయాత్ర ప్రారంభం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

కాంగ్రెస్ నాయకులు కుచాడి శ్రీహరిరావు వస్తున్న మీకోసం పాదయాత్ర నేడు ప్రారంభం కానున్నట్టు కాంగ్రెస్ మండల నాయకులు ఈటెల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 06:30 గంటలకు మండలంలోని బోరిగాం గ్రామంలో ప్రారంభమై వడ్డేపల్లి, బోరిగాం తండ, కాశిగూడ గ్రామల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కారం ఎజెండాగా పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ఎండగడతామని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, మండల ప్రజలు తరలిరావాలని కోరారు.

ఉదారతను చాటుకున్న కరోనా జాతి రత్నాలు

నవతెలంగాణ-బోథ్

మండలంలోని ధన్నూర్(బి) గ్రామానికి చెందిన తొర్తి సాగర్‌కు చెందిన పెద్ద కూతురు సోని, కూతుర్ని అత్తారింటికి పంపడానికి ఆటోలో వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. తల్లి కూతురికి ఇద్దరికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. వారిద్దరికీ చేయి, కాలు ఆపరేషన్ చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. గురువారం బోథ్ మండల కేంద్రానికి చెందిన కరోనా జాతి రత్నాల మిత్రబృందం ఆధ్వర్యంలో రూ.8వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారివి నిరుపేద కుటుంబాలు కావడంతో మరోసారి స్పందించి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నవీన్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, విశ్వనాధ్, ఖలీద్, రమాకాంత్, అల్లకొండ పోతన్న, రామకృష్ణ, శివ, మనోహర్, జానీ, నవీన్, ప్రవీణ్, రమేష్, శ్రీకాంత్, కిషోర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సీఐగా ప్రణయ్ కుమార్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ట్రాఫిక్ సీఐగా బి.ప్రణయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ట్రాఫిక్ సీఐగా అశోక్ బాధ్యతలు స్వీకరించగా ఆయనను ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా బదిలీ చేశారు. దీంతో దాదాపు రెండు నెలల పాటు ఖాళీగా ఉన్న ట్రాఫిక్ సీఐ పోస్టు ఎట్టకేలకు భర్తీ అయింది. నిజామాబాద్ రైల్వే ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన ప్రణయ్ కుమార్‌ను ఆదిలాబాద్ ట్రాఫిక్ సీఐగా నియమించారు. దీంతో ట్రాఫిక్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు అందజేశారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే సీజ్..

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం రోడ్డు మీద తిరిగితే ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ హెచ్చరించారు. గురువారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను పట్టుకొని వాహనదారుల చేత స్వచ్ఛందంగా నెంబర్ ప్లేట్ పెట్టించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాన్ని నడపడం, రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాల నెంబర్లు కనబడకుండా విరగొట్టడం, రంగులు పూయడం లాంటివి చేయవద్దని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు, పిల్లలకు మోటార్ వెహికల్ యాక్ట్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ వెహికల్ డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం లాంటివి చేయకూడదని తెలిపారు.

రైతుబీమా వివరాల సేకరణ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

నూతనంగా పట్టా పాస్‌బుక్‌లు పొందిన రైతుల నుంచి రైతుబీమా కొరకు పార్‌పెల్లి గ్రామంలో గురువారం వ్యవసాయధికారి పవిత్ర వివరాలు సేకరించారు. ఇంటి ఇంటికి వెళ్లి రైతుబీమా, కొత్త పట్టా పాసుబుక్‌లు వచ్చిన రైతుల వివరాలు సేకరించారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్టు తెలిపారు. కొత్త పట్టా పాస్‌బుక్ వచ్చిన 25 మంది రైతుల వివరాలు నోటీసు బోర్డు నందు తెలియపర్చినట్టు పేర్కొన్నారు. గ్రామస్తులు త్వరితగతిన వివరాలు నమోదు చేసుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజేందర్ పాల్గొన్నారు.

హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్స్ ట్రైనింగ్ కొత్త బ్యాచ్ ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్స్ ట్రైనింగ్ కొత్త బ్యాచ్ ప్రారంభించనున్నామని డిపో మేనేజర్ కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు హెవీ మోటార్ డ్రైవింగ్ నేర్చుకోవడానికి స్థానిక డిపో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం 30 రోజులు ఉంటుందన్నారు. శిక్షణకు ఫీజు రూ:15వేల 600 ఉంటుందని ఆసక్తిగల అభ్యర్థులు తప్పనిసరిగా లైట్ మోటర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని మునిపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో గురువారం పలు అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ నాయకులు రాంకిషన్‌రెడ్డి, అల్లోల సురేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. గంగ పుత్రులకు సంఘ భవన నిర్మాణాలకు రూ.9 లక్షలు మంజూరు చేశారు. బీఆర్ఎస్ హయాంలో కుల సంఘాల భవనాలు నిర్మించామని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-దస్తురాబాద్

ప్రభుత్వం ఈనెల 1వ తేది నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నదని హెల్త్ సూపర్‌వైజర్ లలిత అన్నారు. గురువారం భూత్కూర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణవేణి, సౌందర్య, సంగీత, గీతంజలి, రాజమణి, ఏఎన్ఎం రాజేశ్వరి మహిళలు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-కుభీర్



మండలంలోని మలేగాం గ్రామానికి చెందిన రాకేష్‌గౌడ్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పవర్ రామారావు పటేల్ బాధితుడిని పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆయనకు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట యాదవ్‌రావు పటేల్ డాక్టర్ గంగాధర్ రాజు గౌడ్, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ యశ్వవంత్‌రావు పటేల్, చంద్రకాంత్, పాపయ్య, శివకాంత్, హనుమాండ్లు, గ్రామస్తులు ఉన్నారు.

ఎస్‌ఆర్పీ-1 గని టీబీజీకేఎస్ అలాయ్ బలాయ్

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌ఆర్పి-1 గనియందు గురువారం టీబీజీకేఎస్ నాయకులు అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను గని మేనేజర్, ఏజెంట్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, జీఎం చర్చల ప్రతినిధులు పెట్టెం లక్ష్మణ్, వెంగళ కుమారస్వామి, ఆర్కే-5 పిట్ సెక్రెటరీ రామిడి మహేందర్‌రెడ్డి, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ నీలం సదానందం, ఎస్‌ఆర్పి-1 పిట్ సెక్రెటరీ ఎంబడి తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ అయిద తిరుపతిరావు, మేడం తిరుపతి, మల్లారెడ్డి, బత్తుల రాజేశం, శ్రీధర్, వికాస్, బాలాజీ పాల్గొన్నారు.

8న ఎస్పీఎం కార్మికుల దీక్ష

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఎనిమిదో తేదీన కార్మిక దీక్ష చేపట్టనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఇప్పటి వరకు విధుల్లోకి తీసుకోని పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, గత ఎన్నికలకు ముందు కార్మికులకు ఎమ్మెల్యే ఇప్పిస్తానని హామీ ఇచ్చిన రూ.35 వేలను వెంటనే ఇప్పించాలని, మిల్లులో క్యాంటీన్ సౌకర్యం కల్పించాలనే తదితర డిమాండ్లతో ఈ దీక్ష చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. స్థానిక ఎస్పీఎం స్టాఫ్ గేటు ముందు ఉదయం ఎనిమిది గంటల నుండి చేపట్టే ఈ దీక్షకు కార్మికులు తరలిరావాలని కోరారు. కాగా ఈ దీక్షకు ఎస్పీఎం వెల్ఫేర్ నెగోషియన్ కమిటీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు కమిటీ కన్వీనర్ సూర్యప్రకాష్ తెలిపారు. కార్మికులు, పలు సంఘాల నాయకులు, మేధావులు ఈ దీక్షకు సంఘీభావం తెలుపాలని ఆయన కోరారు.

దినసరి కూలీలతో పారిశుధ్య

పనులు చేయించడం సరికాదు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్ల సాధనకు గత 29 రోజులుగా సమ్మె చేస్తున్నారని జిల్లా కేంద్రంలో ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన కార్మికులతో అధికారులు పనిచేయిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ఇతర కూలీలతో చెత్తను తరలిస్తుండగా జీపీ కార్మికులతో కలిసి ఆయన ఆ చెత్తను పంచాయతీ కార్యాలయం ఎదుట డంపు చేయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇతర ప్రాంతాల నుండి రోజువారి కూలీలను తీసుకువచ్చి పని చేయించడం మానుకోవాలని హెచ్చరించారు. కార్మికులకు సహకరించాల్సిన పంచాయతీ అధికారులు ఇలా చేయడం సరైన పద్ధతి కాదని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఈఓతో పాటు ఇతర అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కార్యదర్శి రాజేందర్, పంచాయితీ కార్మికులు రాజు, శ్రీనివాస్, ప్రభాకర్, ఇస్తారి, శంకర్, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

కెరమెరి : జీపీ కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డల వెంకటేశం అన్నారు. కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 29 వ రోజుకు చేరుకుంది. నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వం జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు నరేష్, సంతోష్, మల్లేష్, శ్రీనివాస్, నగేష్, వినోద్ పాల్గొన్నారు.


కాగజ్‌నగర్ రూరల్‌లో..

గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన

రెబ్బెన : గ్రామ పంచాయతీ కార్మికుల చేపడుతున్న నిరవదిక సమ్మె గురువారం 29వ రోజు కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాగవెల్లి సుధాకర్, రమేష్, వెంకటి, దేవాజీ, బాబాజీ, ప్రకాష్, సునీల్, లాలు, సత్యనారాయణ, లక్ష్మి, శోభ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : మండల పరిషత్ కార్యాలయం ఎదుట గత 29 రోజులుగా నిర్వధిక సమ్మె చేపడుతున్న జీపీ కార్మికులు గురువారం వంటావార్పు చేసినిరసన తెలిపారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, విధి నిర్వహణలో చనిపోయిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. వంట వార్పు కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు ముంజం ఆనంద్ కుమార్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బి.రమేష్, ఎండీ ఆఫీస్, సోనులే కుమార్, దుర్గం సంతోష్, బుద్దుల సాంబయ్య, ఈగురపు జనార్ధన్, ధర్మయ్య, సారయ్య, మోరే సంధ్యారాణి, ఏముర్ల పావని, గోలేటి కమల, భాగ్య పాల్గొన్నారు.


ఆసిఫాబాద్‌లో..


రెబ్బెనలో..

రైతుల పక్షపాతి బీఆర్ఎస్ ప్రభుత్వం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మి పునరుద్ఘాటించారు. రైతుల రుణమాఫీ ప్రకటన చేసినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి తన క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. దీనిలో భాగంగా గతంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయడం సంతోషంగా ఉందన్నారు "ఆబ్‌కి బార్ కిసాన్ సర్కార్" అనే నినాదాన్ని మరోసారి నిరూపించుకున్నట్లు వివరించారు. భవిష్యత్తులో రైతులకు సంబంధించిన మరిన్ని సంక్షేమ పథకాలు రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగేశ్వరరావు, సర్పంచులు భీమేష్, బాబురావు, నాయకులు నిస్సార్, హైమద్ రైతులు పాల్గొన్నారు.

కెరమెరి : రైతు రుణమాఫీకి బుధవారం కీలక ప్రకటన చేయడంతో గురువారం మండల కేంద్రంలోని బస్టాండు ప్రాంతంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, పార్టీ మండల అధ్యక్షుడు రాథోడ్ ఉత్తం నాయక్, కుంరంభీంరావు, మడావి రఘునాథ్, రాజయ్య, రాంచందర్, సాయి కిరణ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలోని ముత్యంపల్లి రైతు వేదిక వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. రైతులకు రుణ మాఫీ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, టీఆర్ఎస్ కార్యదర్శి మోటూరి వేణు, అగ్గి సత్తయ్య, భూక్య రాంచందర్, అక్కిపల్లి బుగ్గరాజు, లంక లక్ష్మణ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. దింతో పాటు కాసిపేట మండలంలోని ధర్మారావుపేట రైతు వేదిక వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

జన్నారం : సీఎం కేసీఆర్ పూర్తిగా రైతుల పక్షపాతి అని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్దన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోన్కల్ రైతు వేదికలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రూ.19 వేల కోట్ల పంట రుణమాఫీని అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూమన్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్టులను నిర్మిస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా ఉచిత విద్యుత్తు అందించి రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ మండల కోఆప్షన్ సభ్యుడు మున్వర్ ఆలీ ఖాన్, చింతగూడ పీఏసీఎస్ చైర్మన్ నాసాని రాజన్న, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మమ్మద్ రియాజుద్దీన్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్, నాయకులు శ్రీపతి ఆనందం, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, జాడిశంకర్, తోకల సురేష్, రాములు నాయక్ పాల్గొన్నారు.


కెరమెరిలో..

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సెప్టెంబర్15లోగా ఎస్సి, ఎస్టీ కమీషన్ ఛైర్మెన్‌ను, సభ్యులను నియమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వెంటనే చైర్మన్ నియామకం చేపట్టాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీల హక్కుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిషన్ చైర్మన్ నియామకం చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషించదగ్గ విషయం అన్నారు. తీర్పు ఆధారంగా చేసుకుని ప్రభుత్వం వెంటనే చైర్మన్ నియామక ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం మూడేళ్ళుగా దళిత గిరిజనుల పట్ల ప్రభుత్వం వివక్ష పాటించిన తీరుకు హైకోర్టు ఆదేశాలే నిదర్శనం అన్నారు. కేవీపీఎస్ అనేక సామాజిక ప్రజాసంఘాలను కలుపుకొని సాగించిన ఉద్యమ ఫలితంగా కమీషన్ ఏర్పడిందన్నారు. ఈ కమీషన్ ఇంతకాలం తల లేని మొండెం లాగా పడిఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఎస్సి, ఎస్టీ కమీషన్ చైర్మన్ సభ్యులను నియమించాలని, సెప్టెంబర్ 15లోపే నియమించాలని లేని పక్షంలో దశలవారి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

అంటు వ్యాధులపై కళా బృందం ప్రదర్శన

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని చిచ్చుపెల్లి, మండలకేంద్రంలో గురువారం కలెక్టర్, ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు టీడబ్ల్యుఎస్ కళా బృందం ఆధ్వర్యంలో సీజనల్ అంటు వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళా బృందం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించింది. ప్రతి ఒక్కరు వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు రాకుండా చుట్టుప్రక్కల పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీనికి అందరు సహకరించి ఎలాంటి వ్యాధులు రాకుండా చూడాలని కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్, రియాజ్, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, కళాకారుల సభ్యులు మోహన్ నాయక్, రాజ, బాపు, తిరుపతి, వెన్నెల పాల్గొన్నారు.

రేపటిలోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని వర్హులైన రైతులందరు రేపటిలోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ శోభన్ అన్నారు. మండలంలోని లగ్గాం గ్రామంలో గురువారం రైతుబీమా దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం అర్హులైన జాబితాను గోడలకు అంటించారు. దరఖాస్తు చేసుకొనే రైతులందరు దరఖాస్తులకు రేపే చివరి రోజని, వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేష్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఆర్కే ఓసీపీలో కార్మికుడికి అస్వస్థత

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



ఆర్కే ఓసీపీలో విధులు నిర్వహిస్తున్న పెండం మధుకర్(45) అనే జనరల్ మజ్దూర్ కార్మికునికి గురువారం ఓసీ క్వారీలో అస్వస్థతకు గురై మూర్ఛ పోయాడు. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. మొదటి షిఫ్ట్‌లో క్వారీ లోనికి సర్వే పనుల నిమిత్తం అతడిని నియమించారు. తన విధులు ముగించుకుని క్వారీ పైకి రాగానే సడెన్‌గా మూర్ఛ వచ్చి పడిపోయాడు. గమనించిన అధికారులు, యూనియన్ నాయకులు వెంటనే చికిత్స నిమిత్తం సింగరేణి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని వెంటనే మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రయివేట్ హాస్పిటల్‌కి తరళించారు.

అత్యవసర వైద్య సేవలకే 108, అమ్మ ఒడి వాహనాలు

నవతెలంగాణ-నస్పూర్



అత్యవసర వైద్య సేవల నిమిత్తం ప్రజల సౌకర్యార్థం జిల్లాలో 108 అంబులెన్స్, అమ్మ ఒడి నూతన వాహనాలను ప్రభుత్వం కేటాయించిందని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో 108 , అమ్మ ఒడి వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు 7 అమ్మ ఒడి(102), 2 అంబులెన్స్ (108) కేటాయించారని తెలిపారు. గర్భిణులు, బాలింతలకు అత్యవసర సేవలు అందించడంతోపాటు వారి నివాసం నుండి ప్రభుత్వ ఆసుపత్రికి, పరీక్షల అనంతరం తిరిగి ఇంటికి తీసుకువెళ్లేందుకు అమ్మఒడి వాహనాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని అన్నారు. జిల్లాలోని ప్రజలకు వైద్య సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108, 102 వాహనాల జిల్లా మేనేజర్ కొండల్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా. ఫయాజ్, ప్రోగ్రాం అధికారి డా. నీరజ, ఉప వైద్యాధికారి డా. విజయ పూర్ణిమ, డా. విజయ నిర్మల, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు విశ్వేశ్వరరెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-దహెగాం



భారీ వర్షాల పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీఓ సురేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, సర్పంచ్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. వర్షాలు, వరదల నుండి ప్రజలను ఎలా కాపాడుకోవాలో, ఎలాంటి జాగ్రత్తలు వహించాలో అవగాహన కల్పించారు. అలాగే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వైద్య శాఖ అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరిని అప్రమత్తంగా ఉండేందుకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, మెడికల్ ఆఫీసర్ వందన, ఏపీఓ కల్పనతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జీపీల్లో పారిశుధ్య నిర్వాహణపై దృష్టి పెట్టాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని అంకుసాపూర్, కౌటగూడా, బాబాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలతో పాటు సెగ్రిగేశన్ షెడ్, గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులను ఎలాంటి అలసత్వం లేకుండా సక్రమంగా నిర్వహించాలని, మురుగు కాలువలలో పూడిక తీయాలని, రోడ్లు, నివాస ప్రాంతాలలో వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమలు నివారించేందుకు మందు పిచికారి చేయాలని, మంచినీటి బావులలో బ్లీచింగ్ పౌడర్ వేయాలని తెలిపారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలని సూచించారు. కంపోస్టు ఎరువుల తయారీపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇండ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్ కౌటగూడా సర్పంచ్ లక్ష్మీనారాయణ, బాబాపూర్ సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-జన్నారం

రైతులు తమ పశువులకు తప్పకుండా గాలికుంటు, నట్టల నివారణ టీకాలను వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్, తపాలాపూర్ గ్రామ సర్పంచ్ నైనాల తిరుపతి అన్నారు. గురువారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు, నట్టల నివారణ, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పశువుల పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజన్న రహీం పాల్గొన్నారు.

వాహనాల వేలం పాట వాయిదా

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించాల్సిన వాహనాల వేలం పాట వాయిదా వేసినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. ఈ నెల నాలుగో తేదీ నుండి నూతన మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉన్నందున దానికి సంబంధించిన ఏర్పాట్ల నిమిత్తం ఈ వేలం పాట వాయిదా వేసినట్లు ఆమె వివరించారు.

6న మహార్ ఆత్మీయ సమ్మేళనం

కాగజ్‌నగర్ : ఈ నెల ఆరో తేదీన మహార్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ మహార్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాడి దీపక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక సంతోష్ ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం ఒంటి గంటలకు నిర్వహించే ఈ సమ్మేళనానికి ప్రొఫెసర్‌లతో పాటు మహార్ సంఘం రాష్ట్ర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. సంఘం ప్రాధాన్యత, అవసరం గురించి మేధావులు వివరిస్తారని, దీనికి అన్ని సంఘాల నాయకులు, కులస్థులు హాజరు కావాలని కోరారు.

గొడవ పడిన ఇరు వర్గాలపై కేసు నమోదు

జన్నారం : మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన బాల్త రాజమౌళి, బాల్త సత్తన్న లు డబ్బుల విషయంలో ఆగస్టు ఒకటో తేదీన మందపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున గొడవ పడగా ఇరువురికి గాయాలు అయినాయి. బాల్త సుధాకర్ ఫిర్యాదు మేరకు బాల్త రాజ మౌళి, తో సహా వారి కుటుంబ సభ్యులైన బాల్త సంతోష్, బాల్త జమున, బాల్త మల్లవ్వ, బాల్త సతన్నల పైన, అలాగే బాల్త రాజ మౌళి ఇచ్చిన దరఖాస్తు మేరకు బాల్త సత్యన్నా, బాల్త సుధాకర్ అను వారి పై కేసులు నమోదు చేసినట్లు జన్నారం ఎస్సై సతీష్ గురువారం తెలిపారు.

స్వచ్ఛతపై అవగాహన



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి రవిప్రసాద్ సూచన మేరకు ఆజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం గోలేటిలోని వారసంత, సింగరేణి పాఠశాల, సింగరేణి కాలనీల్లో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. వారసంత, సింగరేణి పాఠశాల, కార్మికుల క్వార్టర్ల కాలనీలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అనంతరం పారిశుధ్య ఉద్యోగులకు పరిసరాలను శుభ్రంగా ఉంచడం పట్ల పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు అవగాహన కల్పించారు. పారిశుధ్య కార్మికులకు హ్యాండ్‌వాష్, సబ్బులు పంపిణీ చేశారు.

మిరప పంటపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-కౌటాల



మండలంలోని తాటిపెల్లి గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ మిరప నారు మడులను పరిశీలించి రైతులకు మిరప పంటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 రోజులుగా కురిసిన వర్షాలకు నారు మడులు తెగుళ్లకు గురయ్యే అవకాశముందని, వాటికి సంబంధించిన వ్యవసాయ అధికారుల సలహాల మేరకు మందులు పిచికారి చేయాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. మిరప పంటను వేసే ముందు మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని సూచించారు.

ఇన్‌స్పైర్ ప్రాజెక్టులపై ఉపాధ్యాయులకు అవగాహన

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

2023-24 సంవత్సరానికి సంబంధించిన ఇన్‌స్పైర్ ప్రాజెక్టులపై ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్ ఇన్‌స్పైర్ ప్రాజెక్టు రిసోర్స్‌పర్సన్ తిరుపతయ్య లక్ష్మణ్ ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఏడో తేదీలోపు ఉపాధ్యాయులు ప్రాజెక్టులను అప్‌లోడ్ చేయాలని, అప్‌లోడ్ చేయడంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రాజెక్టు ఎన్నికైన విద్యార్థికి ప్రాజెక్టు చేయడం కోసం రూ.10 వేలు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతి పాఠశాల నుండి ఐదు ప్రాజెక్టులు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, జడ్పీహెచ్ఎస్ చెడ్వాయి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
శుక్రవారం 04 ఆగస్టు 2023

యాదవ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా లావణ్య

నవతెలంగాణ - హాజీపూర్

జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పుట్ట లావణ్య యాదవ్ గురువారం నియమకమయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన యాదవుల సమావేశంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, జిల్లా అధ్యక్షులు అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి గడ్డం సతీష్ చేతుల మీదుగా ఆమెకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట లావణ్య యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. యాదవుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షుడు వంశీ మోహన్, ఉపాధ్యక్షులు సంపత్, జిల్లా నాయకులు నాగభూషణం, మల్లేష్, శ్రీనివాస్, రాజన్న పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్‌పై రైతులకు అవగాహన

నవతెలంగాణ-కడెం

మండలంలోని లింగాపూర్ గ్రామంలో గురువారం రైతులకు ఆయిల్ ఫామ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. రూ.193 విలువ గల ఆయిల్ ఫామ్ మొక్కలను రూ.20కే సబ్సిడీ ద్వారా రైతులకు అందిస్తామన్నారు. మొదటి నాలుగు సంవత్సరాలకు ఎకరానికి 4200 రూపాయలు పంట ఖర్చులకు ఇస్తామన్నారు. ఈ పంటను మూడు సంవత్సరాల పాటు పూత తొలగిస్తూ పెంచినట్లయితే నాలుగవ సంవత్సరం నుండి నెలనెల 30 సంవత్సరాలు ఆదాయం వచ్చే బంగారు పంట అని తెలిపారు. డ్రిప్ సబ్సిడీ ఐదు ఎకరాలలోపు బీసీ, ఓసి రైతులకు 90శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ సంధ్య, ఏఈఓ రుచిత, ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి శేషేందర్ రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిరికొండ

ప్రజా సమస్యలను గాలికొదిలేసి, సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమై సోయి లేకుండా ఎమ్మెల్యే రేఖ నాయక్ పని చేస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని వాయిపేట్, ఫకీర్ నాయక్ తండ తదితర గ్రామాల్లో పర్యటించారు. వాయిపేట్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన సంగం గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. భారీ వర్షాలతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని అన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన కనీసం ఆదివాసీ గ్రామాలకు సరైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎమ్మెల్యే అవినీతి పాలన మూలంగా గ్రామాలు సమస్యల వలలో పడ్డాయని, అభివృద్ధి పనులు జరుగాలంటే కమీషన్ ఇస్తే గానీ పని జరగదన్నారు. ఈ మధ్య ఓ ఎన్ఆర్ఐ బాబు గ్రామాల్లో పర్యటిస్తూ కేటీఆర్ నా క్లాస్‌మేట్ అంటూ బుకాయిస్తూ, యువతను చెడు అలవాట్లకు బానిస చేస్తున్నారని అన్నారు. పద్ధతి మార్చుకోవాలని లేని పక్షంలో గ్రామాల్లో రానీయకుండా చేస్తామని హెచ్చరించారు. దమ్ముంటే కేటీఆర్‌తో మాట్లాడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, నాయకులు బొడ్డు నవీన్, ప్రవీణ్, మల్లేష్, వెంకట్ రావ్, రాజు, విలాస్, లింగన్న పాల్గొన్నారు.

భాషా సామర్థ్యాలను పెంపొందించాలి

నవతెలంగాణ-తాండూర్

విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే భాష సామర్థ్యాన్ని పెంపొందించే విదంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని డీఈఓ యాదయ్య అన్నారు. గురువారం తంగళ్ళపల్లి పాఠశాలలో నిర్వహిస్తున్న 'తొలిమెట్టు' శిక్షణా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పాఠశాల స్థాయిలో నేర్చుకున్న విద్య భవిష్యత్తును దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే భాషా పరిజ్ఞానంతో పాటు గణిత శాస్త్రంలో ప్రావీణ్యం ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయులు ప్రయివేటు సంస్థల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. తంగళ్ళపల్లి పాఠశాలలో జరుగుతున్న మన ఊరు-మనబడి పథకంలో భాగంగా చేపట్టిన పనుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. పాఠశాలల్లో వసతి సౌకర్యాలను పర్యవేక్షించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, మండల నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా పరిశీలకులు విద్యాసాగర్, వేణుగోపాల్, మల్లెష్ పాల్గొన్నారు.

కాసిపేట : విద్యార్థులకు పూర్తి స్థాయి విషయ జ్ఞానం పెంపొందించాలని డీఈఓ యాదయ్య సూచించారు. గురువారం కాసిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లంబాడీతాండ(ఎస్)లో నిర్వహిస్తున్న తొలిమెట్టు (ఎఫ్ఎస్ఎన్) శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని డీఈఓ యాదయ్య సందర్శించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు సరైన మౌకిక భాష, గణిత సామర్థ్యాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. ఈ నెల 8వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలు విద్యార్థులకు నేర్పించి అన్ని సామర్థ్యాలు సాధించేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నెన్నెల లచ్చయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం లతీఫ్, రిసోర్స్ పర్సన్స్ కిరణ్ కుమార్, నవీన పాల్గొన్నారు.

అక్రమ నియామకాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా నియామకాలు చేయడంపై ఆయా ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొడ్డి దారిన బీసీ వసతి గృహాలలో నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగ నియమాకాలు చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఔట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యాలు అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. నిరుద్యోగులకు గుర్తించి వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని నియామకాలు జరుపుతున్నారని అన్నారు. బీసీ వసతి గృహాలు హాస్టల్లో నియామక ప్రక్రియను దక్కించుకున్న ఏజెన్సీ ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా కామాటి, వాచ్ మెన్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. దీనికి ఆయా శాఖల అధికారులు సహకరిస్తున్నట్లు తెలిసిందని ఆరోపించారు. వెంటనే వీటిపై విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, గేడం టికనంద్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, అదనపు ఎస్పి అచ్చేశ్వరరావుతో కలిసి సిఐలు, తహసిల్దార్లు, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో గతంలో జరిగిన ఎన్నికలలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వారీగా జరిగిన పోలింగ్ శాతాన్ని పరిశీలించాలని, తక్కువ పోలింగ్ శాతం నమోదైన కేంద్రాలు, పార్టీల మధ్య గొడవలు జరిగి ధ్వంసమైన పోలింగ్ కేంద్రాలు, భద్రతాపరమైన సమస్యలు ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లతో



ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లు రాజేశ్వర్, సురేష్, అదనపు ఎస్పి శ్రీనివాస్, కరుణాకర్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-నస్పూర్

అవుట్ సోర్సింగ్ హాస్టల్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని బీసీ హాస్టల్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టర్, బీసీ వెల్ఫేర్ డిడి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహించి, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బీసీ కాలేజ్ హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్లు పది నెలల నుండి కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదని తెలిపారు. వేతనాలు రాక వర్కర్లు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వేదనాలు ఇవ్వని ఏజెన్సీపై చర్యలు తీసుకొని, ఈ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు నెలాఖరులోపు జీతాలు చెల్లించకుంటే సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. అంతేకాకుండా అవుట్ సోర్సింగ్ హాస్టల్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.మెహర్‌బాబ, పి.శ్రీవిద్య, జిల్లా కోశాధికారి నర్సిములు, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, సత్యం, సభ్యులు వసంత, కళ, రాజయ్య, స్వప్న పాల్గొన్నారు.

రైతు రుణమాఫీతో సంబురాలు

నవతెలంగాణ-బోథ్

తెలంగాణ ప్రభుత్వం రైతులకు రూ.లక్షా రుణమాఫీ చేయడంతో గురువారం మండలంలోని పిప్పల్‌ధరిలో గ్రామంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటూ రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేశారని అన్నారు. రైతుబంధు లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులకు ఆదుకుంటున్నారని అన్నారు. బోథ్ మండల కేంద్రంతో పాటు సొనాలలోని సంబురాలు నిర్వహించుకున్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎలక రాజు ఆధ్వర్యంలో కుమురం భీం విగ్రహం ఎదుట టపాకాయలు పేల్చి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఖానాపూర్ : తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రూ.లక్ష వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా గురువారం ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : రైతులకు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కన్వీనర్ కోరిపెల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కేశం లక్ష్మి రమేష్, మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ, నరేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, ఆశన్న, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సిరికొండ : రైతులకు రుణమాఫీ చేస్తూ, రైతుల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచారని మాజీ మంత్రి, మాజీ ఎంపీ నగేష్ అన్నారు. గురువారం మండలంలోని దోబిగూడ, సోంపల్లి, రాయిగూడ, సుంకిడి, కొసుపటేల్ గూడ, జాకీర్‌గూడ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై ఆదివాసులకు అవగాహన కల్పించారు. ఆదివాసుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పోడు భూముల సమస్యను పరిష్కరించి పట్టాలు ఇవ్వటమే కాకుండా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు వర్తింపజేశారని అన్నారు. ఆదివాసీల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని కొందరు ఎన్నికల సమయంలోనే ఉద్యమం పేరిట మోసం చేస్తున్నారని అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని అన్నారు. అనంతరం కురిసిన వర్షాలకు కొట్టుకుపోయిన కొండాపూర్ వంతెన అప్రోచ్ రోడ్డును పరిశీలించారు. తిరిగి మండల కేంద్రానికి చేరుకొని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు రుణమాఫీ చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు ఒరగంటి పెంటన్న, ఆడే శిల, భూమయ్య, కొత్త శంకర్, రమణయ్య, ఇక్బాల్, చందు, లక్ష్మణ్, రోహిదాస్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

తాంసి : రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. గురువారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలలో కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయా మండల కన్వీనర్లు అరుణ్ కుమార్, నారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడుగా నిలిచారని అన్నారు రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని బుధవారం ప్రకటించడంతో రైతు కండ్లల్లో ఆనందం కనబడుతుందని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమాతో పాటు లక్షలోపు బ్యాంక్ రుణమాఫీ ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సుధాకర్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, సంతోష్, గోవర్ధన్‌రెడ్డి, అనిల్, సంజీవరెడ్డి, ధనుంజయ్, రమణ, రఘుతో పాటు సర్పంచ్‌లు ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆస్పత్రికి నిధుల మంజూరుపై హర్షం

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ సివిల్ ఆస్పత్రి 50 పడకల ఆస్పత్రిగా ఉన్న వాటిని 100 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేస్తు నిధులు మంజూరు చేయడంతో గురువారం బోథ్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు బోథ్ జెడ్పీటీసీ రాజనాల సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. 15 రోజుల కింద బోథ్ సివిల్ ఆస్పత్రిలో 50 పడకలకు బదులు వంద పడకల ఆస్పత్రికి నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్‌లోని జెడ్పీటీసీ సంధ్యారాణి సామాజిక ఆస్పత్రి సూపరింటెండెంట్ రవీంద్రప్రసాద్ కోరగా స్పందించిన మంత్రి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి జీఓను జారీ చేశారు. నిధుల మంజూరుకు కృషి చేసిన జెడ్పీటీసీకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

వివేకానందుని స్ఫూర్తితో ముందుకు పోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చిన్న వయసులోనే అనేక విజయాలు సాధించిన వివేకానందున్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్ ప్రిన్సిపాల్ అనిత సూచించారు. రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీ పరీక్షలను గురువారం పట్టణంలోని ఓ ప్రయివేట్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రారంభించారు. స్వామి వివేకానంద జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక విద్యార్థి ముందుకు వెళ్లాలని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

అంతర్‌రాష్ట్ర రహదారులకు మంజూరు ఇవ్వాలి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను పొరుగు మహారాష్ట్రంతో కలిపే అంతర్‌రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారించి నిధులు మంజూరు చేయాలని ఎంపీ సోయం బాపురావు కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీనీ కలిసి ప్రధానమైన అంతర్‌రాష్ట్ర రహదారుల సమస్యను విన్నవించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి సుంకిడి, తలమడుగు మీదుగా మహారాష్ట్రాను ఆనుకుని ఉన్న సార్ఖాని వరకు 60 కిలోమీటర్ల రోడ్డు అస్తవ్యస్తంగా మారిందని రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి నందున వెంటనే ఈ రోడ్డు నిర్మిస్తే తాంసి, తలమడుగు మండలాలతో పాటు మహారాష్ట్రలోని మహోర్ పుణ్యక్షేత్రం వరకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బైంసా నుంచి సరిహద్దు మహారాష్ట్ర హిమాయత్ నగర్ వరకు కుభీర్ మీదుగా డోడర్నా, చిచ్‌ధరి వరకు 48 కిలోమీటర్ల రోడ్డును మంజూరు చేయాలని కోరారు. దీనివల్ల ఇరు రాష్ట్రాల ప్రజలకు అనుసంధానంగా ఉంటుందని ఎంపీ తెలిపారు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం నుంచి పొచ్చెర, సొనాల, మహారాష్ట్రలోని మలక్‌వాడి వరకు 51 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం విస్తరణ పనులు చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలని కోరారు. అంతర్‌రాష్ట్రాల అనుసంధానంతో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఎంపీ సోయం బాపురావు కేంద్రమంత్రికి విన్నవించారు. ఈ రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటానని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్టు ఎంపీ వివరించారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

నవతెలంగాణ-తాండూర్

పసి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప రాణి తెలిపారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రాంపూర్, కాసిపేట అంగన్‌వాడీ సెంటర్‌లలో మహిళలకు తల్లిపాల ఆవశ్యకతను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనసూయ అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, స్వర్ణలత, విజయలక్ష్మి, స్రవంతి, లక్ష్మి, సునీత పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : మండలంలోని బురదగూడ అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ సురేఖ, టీచర్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. గర్భిణీలకు అవగాహన కల్పించారు.

దహెగాం : తల్లి పాలే పుట్టిన బిడ్డలకు శ్రేయస్కరమని సర్పంచ్ దందెర అమ్మక్క అన్నారు. గురువారం మండలంలోని ఒడ్డుగూడ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసి పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండేందుకు తల్లి పాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త అనిత, ఆశావర్కర్ కవిత, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

భీమారం : తల్లిపాల ఆవశ్యకతపై మండల కేంద్రంలోని ఆర్కెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీలో తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ సుపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్ సధా లక్ష్మీ పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-జన్నారం

చివరి అసెంబ్లీ సమావేశాల్లోనైనా గల్ఫ్ కార్మికులకు న్యాయం చేయాలని గల్ఫ్ సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమన్న వర్కింగ్ ప్రెసిడెంట్ అమరగుండ తిరుపతి అన్నారు. గురువారం జన్నారంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉద్యమ సమయంలో గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని రూ.500 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. చాలాసార్లు మొర పెట్టుకున్నప్పటికీ వారు స్పందించడం లేదన్నారు. అప్పటి తెలంగాణ ఉద్యమంలో బొంబాయి బొగ్గుభాయి, దుబాయ్ నినాదాన్ని పట్టుకొచ్చి గల్ఫ్ కార్మికులకు అండగా ఉంటామని గల్ఫ్ కార్మికుల వెంట ప్రభుత్వం తోడై ఉంటామని మాయ మాటలు చెప్పి, గద్దెనెక్కిన కేసీఆర్ ఇప్పుడు గల్ఫ్ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశాల్లో అయిన కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేయాలన్నారు. అలాగే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా, అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా అసెంబ్లీలో గల్ఫ్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దుమ్మల్ల ఎల్లయ్(రెడ్డి), మండల నాయకులు పరకాల మహేష్, గుమ్ముల నర్సయ్య, కండ్లే రాజలింగు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

నవతెలంగాణ-భీమారం

దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు రాజా రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అణుగుణంగా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పటికీ, గడిచిన కాలంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుడిమల్ల వెంకటేశ్వర్లు, నాయకులు దుర్గం లాజర్, రవీందర్, మంతెన సమ్మన్న, లింగస్వామి, మందమర్రి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య, మండల అధ్యక్షుడు కడారి జీవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూర్ మండల సీనియర్ నాయకులు అంకా గౌడ్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాలో చేపట్టిన నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. జీసీ సుబ్బారాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు నులిపురుగుల నివారణ చేపట్టిందని అన్నారు. జిల్లాలోని 2 వేల 90 ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల 1 లక్ష 94 వేల 282 మంది విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, తమ పరిధిలోని పిల్లలను గుర్తించి మాత్రలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు మాత్రలు అందించే సమయంలో వారికి నిర్దేశించిన మోతాదు ప్రకారం అందించాలని, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నపిల్లల వైద్యుల బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్య, సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పిల్లలందరికీ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కండ్ల కలక సమస్యతో బాధపడుతున్న వారు సమస్య తగ్గిన తర్వాత మాత్రలు తీసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనం చేసే ముందు, మరుగుదొడ్లు వినియోగించిన తరువాత చేతులు కచ్చితంగా కడగాలని తెలిపారు. వేడి ఆహారాన్ని తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓ డాక్టర్ అనిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయనిర్మల, నస్పూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమత, సీడీపీఓ విజయలక్ష్మి, డీపీఓ ప్రశాంతి, కేజీబీవీ ప్రిన్సిపాల్ మౌనిక, మెడికల్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్ : మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో, కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు వేసినట్టు పీహెచ్‌సీ వైద్యుడు రాంబాబు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 0 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 0 నుంచి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్రలు 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 1 మాత్రలు భోజనం అనంతరం వేయాలని సూచించారు. పిల్లలకు



మాత్రలు వేయించుటకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మాత్రల పంపిణీ కార్యక్రమంలో హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్‌వైజర్ చౌహన్ చరణ్‌దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విఠల్, వైద్యసిబ్బంది ఈశ్వర్, జంగుబాయి ఆశా లక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

బాసర : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగు దినోత్సవం లో భాగంగా విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను మెడికల్ ఆఫీసర్ ఆకాష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

కెరమెరి : ప్రతి చిన్నారికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలని వైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం నెహ్రూనగర్ ఎంపీపీఎస్ పాటశాలలో నులిపురుగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చిన్నారుల్లో అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న నులిపురుగులను నివారించాలన్నారు. ప్రతి చిన్నారికీ నులి పురుగుల నివారణ(ఆల్బెండజోల్) మాత్రను తప్పక వేయించాలన్నారు. ఒకటి నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా, ఆరేళ్ల నిండి 19 ఏళ్ల వయసు గల వారికి పాఠశాలలు, కళాశాలల్లో మందును పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఒకటి నుంచి రెండేళ్ల చిన్నారులకు 200 మి.గ్రా (సగం) మాత్ర, 2 నుంచి 19 ఏళ్ల వయసు వారికి 400 మి.గ్రా మాత్ర ఒక్కొక్కటి చొప్పున అందించాలని సూచించారు. పిల్లలు ఆహారం తినేముందు చేతులను పరిశుభ్ర పర్చేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రధానోపాధ్యాయులు తిరుమలేష్, ఫార్మసీస్ట్ ఖాళీశ్ హుస్సేన్ పాల్గొన్నారు

రామకృష్ణాపూర్ : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని పలు పాఠాశాలలో ఆరోగ్యశాఖ పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. అలాగే తవక్కల్ పాఠశాలలో అబ్దుల్ అజీజ్ పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల వల్ల వారి మానసిక ఎదుగుదల మందకొటిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత-రాజేష్, ఆశా వర్కర్ కృష్ణ కుమారి పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కళాశాలల్లో అల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నట్టు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని నేహా తెలిపారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోద్యాయుడు భానుప్రకాష్, కేజీబీవీ ఇన్‌ఛార్జి ఎస్ఓ స్వప్న, ఏఎన్ఎం సావిత్రి, భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, సీహెచ్ఓ అనార్పి, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.